మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY

AP State General Secretary
MALAMAHANADU

AP State Joint Secretary
National Consumer Right Commission

Founder & Chairman
Swarna Sagaram Foundation

9440352036
9666038944
vkdvijay09@gmail.com


మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 115 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | శుక్రవారం 25 ఏప్రిల్ 2025 | వెల : 2-00


# టెక్నాలజీ వినియోగంతో రియల్ టైమ్‌లో సేవలు



- స్మార్ట్ పాలనకు ప్రాధాన్యత ఉంటుంది
- త్వరలో భారీ డేటా లేక్ ఏర్పాటు
- పాలనలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌కు ప్రాధాన్యత ఇస్తూనే, ప్రజలకు సేవల విషయంలో మానవీయకోణం చూపాలి
- రాష్ట్రంలో భారీ డేటా లేక్‌ను ఏర్పాటు చేయడంపై దృష్టి పెట్టాం

స్వర్ణసాగరం అమరావతి

పాలనలో ఏఐని వినియోగించినా మానవీయకోణం ముఖ్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గురువారం నాడు సచివాలయంలో నిర్వహించిన ఏఐ వర్క్‌షాప్‌లో సీఎం మాట్లాడుతూ.. టెక్నాలజీ వినియోగంతో రియల్ టైమ్‌లో సేవలను డెలివరీ చేయొచ్చన్నారు. స్మార్ట్ పాలనకు ప్రాధాన్యత ఉంటుందని, త్వరలో భారీ డేటా లేక్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పాలనలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌కు ప్రాధాన్యత ఇస్తూనే, ప్రజలకు సేవల విషయంలో మానవీయకోణం చూపాలని చెప్పుకొచ్చారు. ఏఐ ఆధారిత స్మార్ట్ వ్యవస్థ ఏర్పాటుతో రియల్ టైమ్‌లో సేవలు అందించవచ్చని చెప్పారు. ఇందుకోసం పాత విధానాల స్థానంలో నూతన సాంకేతికతను ప్రవేశపెట్టాలన్నారు. టెక్నాలజీ అనేది ప్రజల కోసం ఉపయోగపడాలన్నారు. రాష్ట్రంలో భారీ డేటా లేక్‌ను ఏర్పాటు చేయడంపై దృష్టి పెట్టామని తెలిపారు. 'ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్సఫర్మేషన్' అంశంపై సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల ఆవశ్యకత, పాలనలో వాటి వినియోగంపైన ముఖ్యమంత్రి మార్గనిర్దేశం చేశారు. 2 ఎంబీపీఎస్ ఇంటర్నెట్ కోసం ఎదురుచూసిన రోజుల నుంచి డేటా ఆధారిత పాలన దిశగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దామన్నారు. వేగంగా భూరికార్డుల డిజిటలైజేషన్ చేయాలని వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, వినతుల్లో అధికంగా 75 శాతం భూసంబంధితమైనవే ఉన్నాయన్నారు. ఈ సమస్య పరిష్కారానికి త్వరితగతిన - మిగతా3లో



## అంతమొందించేందుకు ఎంతవరకైనా

- ఆ ఉగ్రవాదులు భూమ్మీద ఎక్కడ దాక్కున్నా పట్టుకుంటాం
- 'పహల్గాం' హంతకులను, వారికి మద్దతిస్తున్న వారిని
- కలలో కూడా ఊహించనట్లు శిక్షిస్తాం
- ఇది పర్యాటకులపై దాడి మాత్రమే కాదు..
- భారత ఆత్మపై దాడికి శత్రువుల దుస్సాహసం
- ఉగ్రవాదుల స్వర్గధామాన్ని నిర్వీర్యం చేసేసమయం ఆసన్నమైంది: ప్రధాని మోదీ
- మద్దతు ప్రకటించిన దేశాలకు కృతజ్ఞతలు.

# తెగువ చూపారు.. వారందరికీ సెల్యూట్

- 'ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి
- యుద్ధ వాతావరణంలో ప్రజలు బతుకుతున్నారు
- దుర్మార్గమైన రెడ్‌బుక్ పాలన జరుగుతోంది
- "బలం లేకపోయినా స్థానిక సంస్థల్లో టీడీపీ పోటీ చేస్తోంది
- ప్రజలు ఓడించారు కాబట్టే.. చంద్రబాబు తన సొంత నియోజకవర్గం చంద్రగిరిని విడిచిపెట్టి కుప్పం వెళ్లిపోయాడు.



స్వర్ణసాగరం తాడేపల్లి

ఉప ఎన్నికలు, అవిశ్వాస తీర్మానాల సమయంలో వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు తెగువ చూపారని.. వారందరికీ సెల్యూట్ చేస్తున్నానని ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతి నిధులతో గురువారం ఆయన భేటీ అయ్యారు. ముందుగా జమ్మూకశ్మీర్‌లోని ఉగ్రవాదుల దాడిలో అసువులు బాసిన వారి మృతికి సంతాపంగా వైఎస్ జగన్, వైఎస్సార్‌సీపీ నాయకులు కాసేపు మౌనం పాటించారు. అనంతరం సమావేశం ప్రారంభించారు. 'ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. యుద్ధ వాతావరణంలో ప్రజలు బతుకుతున్నారు. దుర్మార్గమైన రెడ్‌బుక్ పాలన జరుగుతోంది" అని వైఎస్ జగన్ - మిగతా3లో



## స్థానిక సంస్థలు.. స్థానిక ప్రభుత్వాలుగా మారాలి

- ఆర్థిక, రాజకీయ, సామాజిక పటుత్వం అవసరం
- రాజకీయాలకు అతీతంగా పంచాయతీలకు నేరుగా నిధులు
- జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల కలెక్టర్లకు అవార్డుల ప్రదానం

స్వర్ణసాగరం అమరావతి

'గ్రామ పంచాయతీలు బలంగా ఎదగాలి. ఆర్థిక, సామాజిక, రాజకీయ సమన్వయంతో ఐక్యంగా పని చేయాలి. అన్ని రంగాల్లో స్వయం ప్రతిపత్తిని సాధించాలి. అభివద్ధి, ఆకాంక్షలు కలగలిపి స్వర్ణ గ్రామాలుగా వెలగాలి' అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆకాంక్షించారు. పల్లెలే దేశానికి పట్టుగొమ్మలు అన్న మహాత్ముడి మాటకు అనుగుణంగా పల్లెలు జాతీయ సమగ్రతకు, సుస్థిరతకు కూడా మూల కేంద్రాలు కావాలి - మిగతా3లో



## ఇక భారత్ విడిచి వెళ్లాల్సిందే

- పాక్ పౌరులకు హెచ్చరిక
- దేశంలో ఉన్న పాక్ దేశస్తులు భారత్‌ను విడిచి వెళ్లిపోవాలి
- పహల్గాం ఉగ్రదాడి వెనుక పాక్ హస్తం ఉంది
- సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దాయాది దేశంపై కఠిన చర్యలు తీసుకుంటోంది



## పాక్‌ను ఒంటిరిని చేసేలా మద్దతును కూడగడుతున్న భారత్

- విదేశీ దౌత్యవేత్తలతో సౌత్ బ్లాక్‌లో కీలక భేటీ..!
- దాయాది దేశాన్ని ఏకాకిని చేసేదిశగా కేంద్రం రాయబారులతో సమావేశం ఏర్పాటు
- ప్రపంచ దేశాల ముందు పాకిస్తాన్‌ను ఎండగట్టేందుకు.. ఉగ్రదాదుల దాడిని ప్రపంచదేశాలకు వివరించే ప్రయత్నం చేసింది

## ఏపీలో కొత్త పెన్షన్లకు గ్రీన్ సిగ్నల్

- భర్తను కోల్పోయిన వితంతువులను ఆదుకోవడం కోసం 89,788 కొత్త వితంతు పెన్షన్లకు ఆమోదం
- దాదాపు లక్ష కొత్త పెన్షన్లకు సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్
- కొత్తగా ధరఖాస్తు చేసుకున్న వారికి పెన్షన్‌ను జూన్ నుండి




స్వర్ణసాగరం అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ నెలకు రూ.4 వేలు చేసిన సంగతి తెలిసిందే. దివ్యాంగులకు సైతం నెల రూ.6 వేలు ఇస్తోంది. ఒకటో తేదీ ఉదయాన్నే ప్రభుత్వ అధికారులు ఏకంగా ఇంటికొచ్చి మరీ పెన్షన్ అందజేస్తున్నారు. ఈ క్రమంలోనే కూటమి ప్రభుత్వం కొత్త పెన్షన్లకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. దాదాపు లక్ష కొత్త పెన్షన్లకు సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. భర్తను కోల్పోయిన వితంతువులను ఆదుకోవడం కోసం 89,788 కొత్త వితంతు పెన్షన్లకు ఆమోదం తెలిపారు. మే నెల మొదటి తారీఖు నుండి వీరందరికీ - మిగతా3లో

# పాక్‌ను ఒంటిరిని చేసేలా మద్దతును కూడగడుతున్న భారత్

పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో జర్మనీ, జపాన్, పోలాండ్, బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా, ఖతర్‌తో సహా అనేక దేశాల రాయబారులతో విదేశాంగ మంత్రిత్వ శాఖ సౌత్ బ్లాక్‌లోని కార్యాలయంలో కీలక సమావేశం నిర్వహించింది. పహల్గాం దాడి ఘటన ఆయా దేశాల రాయబారులకు విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ వివరించారు. పాక్ అండతో ఉగ్రవాదులు ఘాతుకానికి పాల్పడ్డ తీరును ఆయా దేశాలకు వివరించి.. దాయాది దేశాన్ని ఏకాకిని చేసేదిశగా కేంద్రం రాయబారులతో సమావేశం ఏర్పాటు చేసింది. ప్రపంచ దేశాల ముందు పాకిస్తాన్‌ను ఎండగట్టేందుకు.. ఉగ్రదాదుల దాడిని ప్రపంచదేశాలకు వివరించే ప్రయత్నం చేసింది. చైనా, కెనడాతో సహా జీ20 దేశాలు, ఎంపిక చేసిన దేశాల రాయబారులకు పహల్గాం ఉగ్రవాద దాడి గురించి విదేశాంగ మంత్రిత్వ శాఖ వివరించింది. సమావేశం దాదాపు 30 నిమిషాల పాటు కొనసాగింది. పహల్గాంలో ఉగ్రవాదులు ఎలా మారణకాండ సృష్టించారో వివరించి.. అంతర్జాతీయంగా ఆయా దేశాల మద్దతును కూడగట్టేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఇదిలా ఉండగా.. బుధవారం అర్ధరాత్రి విదేశాంగ మంత్రిత్వ శాఖ పాకిస్తాన్ అత్యున్నత దౌత్యవేత్త సాద్ అహ్మద్‌ను సైతం పిలిపించిన విషయం తెలిసిందే. భారత ప్రభుత్వం ఆయనకు 'పర్సన నాన్ గ్రాటా' నోట్‌ను జారీ చేసింది. పర్సన నాన్ గ్రాటా అంటే ఒక దౌత్యవేత్త లేదంటే.. ఓ విదేశీ వ్యక్తికి ఒక నిర్దిష్ట దేశంలో ప్రవేశం లేదంటే.. బస నిరాకరించినట్లుగా అర్థం. భారతదేశం ఈ నోట్‌ను పాకిస్తాన్ దౌత్యవేత్తలకు అందజేసింది. వారంతా వారంలోగా భారత్‌ను విడిచి వెళ్లాల్సి ఉండనున్నది. దక్షిణ కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. బుధవారం జరిగిన సీసీఎస్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్న విషయం తెలిసిందే. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ సహా ఇతర సీనియర్ మంత్రులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉగ్రవాద దాడిని తీవ్రంగా పరిగణించింది. న్యూఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషన్‌లో నియామకమైన రక్షణ, నావికాదళం, వైమానిక దళ సలహాదారులను పర్సన నాన్ గ్రాటాగా ప్రకటించాలని సీసీఎస్ నిర్ణయించిందని విదేశాంగ కార్యదర్శి తెలిపారు. ఈ క్రమంలో ఆయా దౌత్యవేత్తలను వారం రోజుల్లోగా భారతదేశం విడిచి వెళ్లాలని ఆదేశించారు. దీనితో పాటు, ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషన్ నుంచి భారతదేశం తన సైనిక సలహాదారులను సైతం వెనక్కి పిలువనున్నది. అట్టారి చెక్ పోస్ట్‌ను తక్షణమే మూసివేయాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది. చెల్లుబాటు అయ్యే పత్రాలతో ఈ మార్గం ద్వారా ఇప్పటికే భారతదేశంలోకి ప్రవేశించిన వారు మే 1, 2025 నాటికి అదే మార్గం ద్వారా తిరిగి రావాలని సూచించింది. పాకిస్తాన్‌తో సింధు జల ఒప్పందాన్ని తక్షణమే నిలిపివేయాలని కూడా భారతదేశం నిర్ణయించింది. సార్క్ వీసా మినహాయింపు పథకం కింద పాకిస్తాన్ పౌరులు ఇకపై భారత్‌లో ప్రయాణించేందుకు అనుమతి ఇవ్వరు. వీసా స్కీమ్ కింద భారతదేశంలో ఉన్న పాకిస్తానీ పౌరులు 48 గంటల్లోపు దేశం విడిచి వెళ్లాలని ఆదేశాలు జారీ చేసింది.



# భయానక అనుభవం.. ఉగ్ర దాడి నుంచి ఆ బృందం ఎలా తప్పించుకుందంటే?

**శ్రీనగర్:** అందాల కశ్మీరంలో పర్యాటకులపై తూటాల వర్షం కురిసింది. వారిపై ఉగ్ర ముష్కరులు విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాంలోని బైసారన్ ప్రాంతంలో మంగళవారం మధ్యాహ్నం జరిగిన ఈ దారుణానికి 26 మంది పర్యాటకులు బలయ్యారు. 20 మందికి పైగా గాయపడ్డారు. మృతుల్లో ఇద్దరు విదేశీయులున్నారు. వారిలో ఒకరు నేపాలీ కాగా మరొకరిది యూఏఈ. మరో ఇద్దరు స్థానికులు కాగా మిగతావారు కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, యూపీ, బిహార్ తదితర రాష్ట్రాలకు చెందినవారు. వారిలో కేరళ రాష్ట్రానికి చెందిన ఓ బృందం ఉగ్రదాడి నుంచి తృటిలో తప్పించుకుంది. కేరళ నుంచి చిన్నారి సహా దాదాపు 23 మంది కశ్మీర్ పర్యటనకు వచ్చారు. వాళ్లంతా బైసరన్ ప్రాంతంలో ప్రకృతి అందాలను ఆస్వాదించేందుకు వెళ్లారు. అయితే, టూరిస్ట్ స్పాట్‌కు వెళ్లాలంటే గుర్రంపైన వెళ్లాల్సి ఉంటుంది. దీంతో వారు గుర్రపు స్వారీ ఖరీదు అధికంగా ఉండటంతో వేరే ప్రదేశానికి ట్యాక్సీ మాట్లాడుకుని వెళ్లిపోయారు. దీంతో ఈ దాడి నుంచి తృటిలో ప్రాణాలతో పడ్డారు. వేరే ప్రదేశానికి వెళ్తున్న టైంలో తమకు కొన్ని భారీ శబ్దాలు వినిపించాయని.. దుకాణాలు మూసివేస్తున్నారని.. ప్రజలు కూడా పారిపోతున్నారని ఆ పర్యాటకులు వివరించారు. అక్కడ ఏం జరుగుతోందో తమకు అర్థంకాలేదన్నారు. మేము అందమైన ప్రదేశానికి తీసుకెళ్లమని తమ గైడ్‌ను అడిగామని.. బతికి ఉండాలనుకుంటున్నారా..? లేదా..? అని. ట్యాక్సీ అతను సరాసరి తామున్న హోటల్ వద్దకు తీసుకెళ్లాడన్నారు. టీవీలో వార్తలు చూసిన తర్వాత అక్కడ ఉగ్రదాడి జరిందని.. గుర్రపు స్వారీకి వెళ్లి ఉంటే తమ పరిస్థితి ఎలా ఉండేందోనంటూ భయంకరమైన అనుభవాన్ని వివరించారు.



## ఇక భారత్ విడిచి వెళ్లాల్సిందే



**న్యూఢిల్లీ :** భారత్‌లోని పాక్ పౌరులకు కేంద్ర మరోసారి హెచ్చరికలు జారీ చేసింది. దేశంలో ఉన్న పాక్ దేశస్తులు భారత్‌ను విడిచి వెళ్లిపోవాలని సూచించింది. జమ్మూకశ్మీర్ పహల్గాం ఉగ్రదాడిని భారత్ తీవ్రంగా ఖండిస్తోంది. పహల్గాం ఉగ్రదాడి వెనుక పాక్ హస్తం ఉందని, సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దాయాది దేశంపై కఠిన చర్యలు తీసుకుంటోంది. ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో బుధవారం సమావేశమైన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ తీసుకున్న ఐదు సంచలన నిర్ణయాల అమలుకు భారత్ వడివడిగా అడుగువేస్తోంది. వేగంగా చర్యలు తీసుకునే దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా గురువారం పాక్ పౌరులకు జారీ చేసిన అన్నీ వీసాలను భారత్ రద్దు చేసింది. వాటిలో వైద్య వీసాలు కూడా ఉన్నాయి. పాకిస్తానీలకు వీసా సేవలను నిలిపివేసింది. కొద్ది సేపటిక్రితం విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారిక ప్రకటన విడుదల చేసింది. పాక్ పౌరులకు చెల్లుబాటయ్యే అన్నీ వీసాలను ఏప్రిల్ 27 రద్దు చేస్తున్నట్లు తెలిపింది. ఆ దేశ పౌరులకు జారీ చేసిన అన్నీ వైద్య వీసాలు ఏప్రిల్ 29 మంగళవారం వరకు మాత్రమే చెల్లుబాటు అవుతాయని పేర్కొంది. సవరించిన సమయపాలన ఆధారంగా ప్రస్తుతం భారతదేశంలో ఉన్న అన్ని పాకిస్తానీలు వారి వీసాల గడువు ముగిసేలోపు వెళ్లిపోవాలని పేర్కొంది.

# పాకిస్తాన్ వెన్నులో వణుకు!

### భారత్ సర్జికల్ స్ట్రయిక్స్ చేస్తుందేమోనని మిస్సైల్స్ టెస్ట్‌కు ఆదేశాలు..!

పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్‌పై భారత్ కఠిన చర్యలకు ఉపక్రమించింది. అయితే, దాడి ఘటన తర్వాత భారత్ ఎలాంటి చర్యలు తీసుకుబోతోందని పాకిస్తాన్ భయాందోళనకు గురవుతున్నది. ఈ క్రమంలో ఈ నెల 24-25 తేదీల్లో జరిగిన ఎకనామిక్ జోన్‌లో కరాచీ తీరంలో ఉపరితలం నుంచి ఉపరితలం వరకు లక్ష్యాలను ఛేదించే క్షిపణులను పరీక్షించేందుకు పాకిస్తాన్ నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే, పరిణామాలన్నింటిని భారతీయ ఏజెన్సీలు నిశితంగా పరిశీలిస్తున్నాయి. గతంలో ఉగ్రవాదులు దాడులకు ఆత్మాహుతికి పాల్పడడంతో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు వీరమరణం పొందిన విషయం తెలిసిందే. ఆ ఘటన తర్వాత పాకిస్తాన్‌పై భారత్ సైర్జికల్ స్ట్రయిక్స్ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే మళ్లీ భారత ఎలాంటి దాడులు చేస్తుందోనని పాకిస్తాన్ ఆందోళనకు గురవుతున్నారు. పహల్గాం దాడి తర్వాత పాకిస్తాన్‌పై భారత్ కఠిన చర్యలకు ఉపక్రమించింది. సింధు జలాల ఒప్పందం రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఆ దేశంపై ఆందోళన మరింత పెరిగింది. భారత్ దాడి చేస్తుందని పాకిస్తాన్ భావిస్తున్నది. ఇందులో భాగంగానే మిస్సైల్స్‌ని పరీక్షిస్తుంది. పాకిస్తాన్ వైమానిక దళం, నావికదళానికి నోటీసులు జారీ చేసింది. ఏదైనా దాడి జరిగితే ప్రతిస్పందించాలని సైన్యాన్ని అప్రమత్తం చేసింది. పాకిస్తాన్ నేవీ విన్యాసాలు మొదలుపెట్టిందని భారత్‌లో రక్షణ, భద్రతా సంస్థల వర్గాలు తెలిపాయి. భారత కదలికలను పాక్ పరిశీలిస్తూ వస్తున్నది. పహల్గాం దాడి ఘటనకు పాల్పడిన వారితో పాటు వారి స్పాన్సర్లను జవాబుదారీగా చేస్తామని భారత్ స్పష్టం చేసింది. పాకిస్తాన్‌లో జరుగుతున్న కార్యకలాపాలను భారత ఏజెన్సీలు నిశితంగా గమనిస్తున్నాయి. పాకిస్తాన్ సైన్యం సన్నాహాలను పర్యవేక్షిస్తున్నారు. పహల్గాం దాడి తర్వాత భారతదేశంలో జరిగిన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశంలో ప్రధాన నిర్ణయాలు తీసుకున్నారు. పహల్గాం దాడితో పాకిస్తాన్ సంబంధాలపై చర్చించారు. పాకిస్తాన్ సరిహద్దు ఉగ్రవాదానికి మద్దతును ఉపసంహరించుకునే వరకు.. 1960 నాటి సింధు జల ఒప్పందాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్లు కేంద్రం చర్యలు తీసుకున్నది. అయితే, భారత ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తక్షణం ప్రభావం చూపకపోయినా.. దీర్ఘకాలికంగా ఇబ్బందులుపడే అవకాశాలున్నాయి. అలాగే, అట్టారిలోని ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ కూడా తక్షణమే మూసివేశారు. ఎస్ఏఏఆర్‌సీ వీసా మినహాయింపు పథకం కింద పాకిస్తాన్ జాతీయులను భారత్‌లో పర్యటించేందుకు అనుమతించరు. గతంలో పాక్ జాతీయులకు జారీ చేసిన వీసాలు రద్దయ్యాయి. వీసాలు రద్దయిన నేపత్యంలో భారత్‌ను విడిచి వెళ్లేందుకు 48 గంటల సమయం ఉంటుంది.



## అంతమొందించేందుకు ఎంతవరకైనా



**పట్నా:** పహల్గాంలో అమాయకుల ప్రాణాలను బలిగొన్న ఉగ్రవాదుల అంతు చూస్తామని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. ఆ హంతకులు భూమ్మీద ఎక్కడ దాక్కొన్నా వెతికి పట్టుకొని శిక్షిస్తామన్నారు. ఉగ్రవాదులకు, ఉగ్రమూకలకు మద్దతిస్తున్న వారికి కలలో కూడా ఊహించని విధంగా కఠిన శిక్ష విధిస్తామని స్పష్టం చేశారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గురువారం బిహార్‌లోని మధుబనిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా పహల్గాంలో ఉగ్రదాడి గురించి ఆయన ప్రస్తావిస్తూ.. ముష్కరులకు తీవ్రమైన హెచ్చరిక చేశారు. వారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. తన ప్రసంగం ఆరంభంలో 'పహల్గాం ఉగ్రదాడిలో అసువులుబాసిన మన కుటుంబ సభ్యుల గౌరవార్థం మనమంతా మౌనం పాటిద్దాం' అని మోదీ సభికులను కోరారు. ప్రధానితో పాటు సభకు హాజరైన వారంతా ఒక నిమిషం పాటు మౌనం పాటించి, మృతులకు అంజలి ఘటించారు. అనంతరం దాడి గురించి ప్రధాని స్పందించారు. పాకిస్థాన్‌కు పరోక్షంగా హెచ్చరికలు జారీ చేశారు. "పహల్గాంలో దాడికి పాల్పడిన ఉగ్రవాదులను, ఈ కుట్రకు సహకరించిన వారిని.. వారు కలలో కూడా ఊహించని విధంగా శిక్షిస్తాం" అని మోదీ స్పష్టం చేశారు. సాధారణంగా హిందీ, ప్రాంతీయ భాషల్లో ప్రసంగాన్ని ఆరంభించే ప్రధాని.. గురువారం హఠాత్తుగా కొద్దిసేపు ఆంగ్లంలో మాట్లాడారు. "మిత్రులారా.. బిహార్ గడ్డపై నుంచి యావత్ ప్రపంచానికి నేను ఒక్కటే చెబుతున్నా. అమాయకుల ప్రాణాలు తీసిని ప్రతి ఉగ్రవాదినీ భారత్ వెతికి పట్టుకుంటుంది. వారి వెనక ఉన్నవారినీ వదిలిపెట్టబోం. అందరినీ కఠినంగా శిక్షిస్తాం. వారి అంతు చూసేందుకు ఎంతవరకైనా వెళ్తాం. భారతదేశ స్ఫూర్తిని ఉగ్రవాదం ఎప్పటికీ విచ్ఛిన్నం చేయలేదు. ఉగ్రవాదాన్ని క్షమించే ప్రసక్తే లేదు" అని పేర్కొన్నారు. ఉగ్రవాదంపై పోరులో భారత్ వెనక్కి తగ్గదన్న సందేశాన్ని, ముష్కరులకు హెచ్చరికనూ మోదీ ప్రపంచానికి తెలియజేసేందుకే ఆంగ్లంలో మాట్లాడారు. అనంతరం ఆయన హిందీలో ప్రసంగించారు. "బాధితులకు న్యాయం చేసేందుకు అన్ని రకాలుగా ప్రయత్నిస్తాం. యావత్ దేశం దీనికి కట్టుబడి ఉంటుంది. మానత్వంపై నమ్మకం ఉన్న ప్రతి ఒక్కరూ మనతోనే ఉన్నారు. ఈ కష్ట సమయంలో అనేక దేశాల ప్రజలు, నేతలు మనకు మద్దతుగా నిలిచారు. వారందరికీ ధన్యవాదాలు" అని ప్రధాని చెప్పారు. 140 కోట్ల మంది భారతీయుల సంకల్పం ఉగ్రవాదం వెన్ను విరిస్తుందన్నారు. పహల్గాంలో ఉగ్రవాదులు 26 మంది అమాయకులను పొట్టన పెట్టుకున్న దారుణ ఘటనను దేశమంతా ఖండిస్తోందని, బాధితుల కుటుంబాలకు అండగా నిలుస్తోందని చెప్పారు. క్షతగాత్రులను ఆదుకునేం దుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందన్నారు. ఈ ఉగ్రదాడి కారణంగా ఓ తల్లి కుమారు డిని, ఓ మహిళ సోదరుడిని, మరో మహిళ జీవిత భాగస్వామిని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. "కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతి ఒక్కరిలోనూ బాధ, ఆగ్రహం ఉన్నాయి. ఇది కేవలం పర్యాటకులపై జరిగిన దాడి కాదు. భారత ఆత్మపై దాడి చేసేందుకు శత్రువులు చేసిన దుస్సాహసం" అని ప్రధాని పేర్కొన్నారు. ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు దేశం మొత్తం దృఢ సంకల్పంతో ఉందన్నారు. ఉగ్రవాదుల స్వర్గధామాన్ని నిర్వీర్యం చేసేందుకు సమయం ఆసన్నమైందని మోదీ స్పష్టం చేశారు.

## నేనేమీ మాట్లాడలేను.. ఒంటరిగా వదిలేయండి

### హైదరాబాద్ ఐబీ ఆఫీసర్ తండ్రి కన్నీటి వేదన



జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదులు సృష్టించిన మారణకాండకు అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. అనంతనాగ్ జిల్లా పెహల్గాం పట్టణ సమీపంలో మంగళవారం మధ్యాహ్నం పర్యాటకులే లక్ష్యంగా చేసిన దాడిలో 26 మంది పర్యాటకులు అసువులు బాసారు. పెహల్గాంలోని బైసరాన్‌కు విహార యాత్రలోభాగంగా , ప్రకృతి అందాలను వీక్షిస్తున్న తరుణంలో ఉగ్రమూకలు వారిపై దాడికి తెగబడ్డారు. దాంతో ఆ ఆనంద క్షణాలు కాస్తా విషాదంగా మారిపోయాయి. ఉగ్రదాడిలో చనిపోయిన వారిలో జార?ండ్ రాష్ట్రానికి చెందిన రిటైర్డ్ హెడ్ మాస్టర్ కుమారుడు ఉన్నారు. ఐబీ(ఇంటెలిజెన్సీ బ్యూరో) ఆఫీసర్ గా హైదరాబాద్ లో విధులు నిర్వర్తిస్తున్న మనీష్ రంజాన్.. ఉగ్రమూకల దాడిలో ప్రాణాలు విడిచాడు. రంజాన్ మృతదేహం బుధవారం స్వస్థలానికి చేరుకున్న తరుణంలో ఆయన తండ్రి మంగ్లేస్ మిశ్రా కన్నీటి పర్యంతమయ్యారు. కుమారుడి మృతదేహాన్ని చూస్తూ కృంగిపోయారు. ఈ క్రమంలోనే జాతీయ మీడియా ఆయన్ని పలకరించగా తాను మాట్లాడలేని పరిస్థితిలో ఉన్నానని, ఒంటరిగా ఉన్నానంటూ కన్నీళ్లు పెట్టుకున్నారు. 'నన్ను ఒంటరిగా వదిలేయండి. నేనే మాట్లాడలేను. కశ్మీర్ కు నవ్వుతూ వెళ్లాడు నా కుమారుడు రంజన్. ప్రతీరోజూ మాకు కాల్ చేసి మా ఆరోగ్యం గురించి అడిగేవాడు.. జాగ్రత్తలు చెప్పేవాడు. తాను అసువులు బాసిన చివరి రోజు కూడా మాకు కాల్ చేశాడు. అంతకుముందే మా కాల్ చేసి మాట్లాడిన నా కుమారుడు ఇలా వస్తాడని అనుకోలేదు' అంటూ కన్నీటి వేదనతో చెప్పారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి వీడ్కోలు

స్వర్ణసాగరం- శ్రీకాళహస్తి



పెహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో కావలి వాసి మధుసూదన రావు సోమిశెట్టి హతమ య్యారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ రోజు మధ్యాహ్నం మధుసూదన రావు భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తిరుగు ప్రయాణంలో రేణిగుంట విమానాశ్రయంకి విచ్చేసిన పవన్ కళ్యాణ్‌కి శ్రీకాళ హస్తి నియోజకవర్గం జనసేన ఇన్చార్జి కోట వినుతా వీడ్కోలు పలికారు.

మాకలం - సామాన్యుడి బలం RNI No: APTEL/2020/1906
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# స్థానిక సంస్థలు.. స్థానిక ప్రభుత్వాలుగా మారాలి

-మొదటిపేజీ తరువాయి

అన్నారు. స్థానిక సంస్థలు అన్ని రంగాల్లో స్వావలంబన సాధించి స్థానిక ప్రభుత్వాలుగా మారేలా ప్రతి ఒక్కరూ కషి చేయాలని, దానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. "నాకు పల్లెలు అంటే ప్రాణం. పల్లెల్లో బతకాలని బలంగా ఉండేది. కానీ సాధ్యపడలేదు. కూటమి ప్రభుత్వంలో చాలా ఇష్టంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి శాఖలను చేపట్టాను. శాఖలను తీసుకున్న తర్వాత 2 నెలల పాటు సమగ్ర పరిశీలన చేసిన తర్వాత అధికారుల సమావేశంలో నేను చెప్పింది ఒక్కటే.. పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి శాఖల్లో ఏ పనికి ఏ నిధుల కేటాయింపు జరిగిందో అది పక్కాగా దానికే ఖర్చు చేయాలి. పారదర్శకంగా పనులు జరగాలి అని చెప్పాను. ఎలాంటి మళ్లింపులు, వధా ఖర్చులు లేకుండా పల్లెల్లో సౌకర్యాలు, వసతులు సమకూరాలి అని చెప్పాను. దాని ప్రకారమే ఇప్పుడు పనులు జరుగుతున్నాయి. అలాగే పీఆర్, ఆర్.డి. శాఖల్లోని సిబ్బంది బదిలీలు ఎన్నడూ జరగనంత పారదర్శకంగా జరిపాం. సిఫార్సులకు, అవినీతికి తావు లేకుండా బదిలీలను పక్కాగా జరిపాం. మంత్రులు, ఎమ్మెల్యేల సిఫార్సులు ఉన్నప్పటికీ నిబంధనలను అనుసరించి మాత్రమే బదిలీలు చేశాం. సమర్ధత ఉన్నా నిర్లక్ష్యం కాబడిన ఉద్యోగులను, అధికారులకు తగిన సమున్నత అవకాశాలు ఇచ్చేలా ప్రణాళికతో ముందుకు వెళ్లాం. పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి శాఖల్లో సమూల మార్పులు తీసుకొచ్చాం. దీని ఫలితమే సమష్టి కషితో పనులు పల్లెలలో వేగంగా జరుగుతున్నాయి. దీనిని ముందుకు తీసుకెళ్లడంలో ఎంతో కషి చేస్తున్న పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ శశిభూషణ్ కుమార్ గారికి,




పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి శాఖ కమిషనర్ శ్రీ మైలవరపు కష్ణతేజ గారికి ప్రత్యేక కతజ్ఞతలు తెలుపుతున్నాను. పనులను వేగవంతంగా పూర్తి చేసిన కాంట్రాక్టర్లకు సంబంధించిన బిల్లులు కూడా త్వరలోనే అందుతాయి. కేంద్రంలో కొన్ని ఆర్థికపరమైన అంశాల వల్ల ఆలస్యం అయింది. అవి త్వరలోనే తీరుతాయి. నాకు పాలనపరమైన అనుభవం లేకున్నా, ప్రజలకు మేలు చేయాలనే త్రికరణ శుద్ధి ఉంది. రాజకీయాలకు అతీతంగా నిధులు అందిస్తున్నాం . గ్రామ పంచాయతీలు గతంలో కులాలు, రాజకీయాలు, వర్గపోరుతో సతమతం అయ్యేవి. దీన్ని క్రమంగా అధిగమిస్తున్నాం. గ్రామ పంచాయతీలకు రాజకీయాలకు అతీతంగా నిధులు అందిస్తున్నాం. ఉపాధి కూలీ అనొద్దు.. ఉపాధి శ్రామికుడు లేదా నేస్తంగా పిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి, ఏపీఎస్ఆర్ డీపీఆర్ కమిషర్ ఆర్. ముత్యాలరాజు, గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ఎండీ అనిల్ కుమార్ రెడ్డి, అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, సత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ డైరెక్టర్ వై.వి.కె. షణ్ముఖ్, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం సీఈ బాలు నాయక్, గ్రామీణ నీటిసరఫరా, పారిశుధ్య విభాగం చీఫ్ ఇంజినీర్ గాయత్రిదేవి, సర్పంచుల సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలకలపూడి పాపారావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తెగువ చూపారు.. వారందరికీ సెల్యూట్

-మొదటిపేజీ తరువాయి

మండిపడ్డారు. ప్రజావ్యతిరేకతను అణచివేయడం సాధ్యం కాదన్న ఆయన.. మేనిఫెస్టో అమలు చేయకపోతే ప్రతి వైఎస్సార్‌సీపీ కార్యకర్త నిలదీస్తాడని చెప్పారు. "బలం లేకపోయినా స్థానిక సంస్థల్లో టీడీపీ పోటీ చేస్తోంది. ప్రజలు ఓడించారు కాబట్టే.. చంద్రబాబు తన సొంత నియోజకవర్గం చంద్రగిరిని విడిచిపెట్టి కుప్పం వెళ్లిపోయాడు. అక్కడ బీసీలు ఉన్నారు.. వారు ఆర్థికంగా ఇతరత్రా బలంగా ఉండరు కాబట్టి, వారిని తొక్కితొక్కిపెట్టవచ్చని చంద్రబాబు కుప్పంలో పాగావేశారు" అని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

**జై జగన్.. అన్నారని కేసులు పెట్టారు..**

చంద్రగిరి ఎంపీపీ ఉప ఎన్నికల్లో గెలిచాక జై జగన్, జై వైఎస్సార్‌సీపీ అన్నారని కేసులు పెట్టారు. గ్రామాల్లో తెలుగుదేశం నాయకులు తిరిగే ధైర్యంలేదు. తిరిగితే ఇచ్చిన హామీలపై ప్రజలు నిలదీస్తారు. రాష్ట్రంలో వ్యవస్థలన్నీ విధ్వంసం. ప్రభుత్వ స్కూళ్లకు వెళ్లడాన్ని నరకంగా మార్చే శారు. విద్యా, వైద్య రంగాలు దారుణంగా తయారయ్యాయి. చంద్రబాబుగారు అధికారంలో వచ్చాక 4 లక్షలు పెన్షన్లు తీసేశారు. అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయింది. బెల్టుషాపులు గుడి, బడి పక్కనే కనిపిస్తున్నాయి.

**రూపాయికి ఇడ్లీ వస్తుందో లేదో తెలియదు కానీ..**

..ప్రతి బాటిల్‌పైన రూ.20ల ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. వైఎస్సార్‌సీపీలో కన్నా ఇసుక రేటు రెండింతలు పెరిగింది. ఉచితం అని చెప్పి.. దోచుకుంటున్నారు. పైనుంచి కిందిదాకా ముడుపులు చెల్లిస్తేనే మైనింగ్ అయినా, పరిశ్రమ అయినా నడిచేది. అవినీతినుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి డైవర్షన్ టాపిక్స్ ఎంచుకుంటున్నారు. విశాఖపట్నంలో ఊరూపేరు లేని ఉర్సా లాంటి కంపెనీలకు రూ.3,000 కోట్లు ఖరీదు చేసే భూములిస్తున్నారు. ఒక చిన్న ఇంట్లో రెషిడెన్షియల్ అపార్ట్‌మెంట్ కట్టే కరెంటు బిల్లు ఆ కంపెనీ కడుతుంది. అమెరికాలో వాళ్ల ఆఫీసు చూస్తే.. అది కూడా చిన్న ఇల్లే. రూపాయికి ఇడ్లీ వస్తుందో లేదో తెలియదు కానీ చంద్రబాబు హయాంలో ఉర్సా లాంటి ఊరూ పేరు కంపెనీకి రూ.3,000 కోట్ల డబ్బులు దోచిపెడుతున్నారు.



విశాఖఫట్నంలో లూలు గ్రూపులకు, లిల్లీ గ్రూపులకు రూ.1500- 2000 వేల కోట్లు ఖరీదు చేసే భూములను.. టెండర్లు లేకుండా కట్టబెట్టారు.

**జగన్ చేయగలిగాడు.. బాబు ఎందుకు చేయలేకపోతున్నాడు?'**

..లెఫ్ట్, రైట్, సెంటర్ రాష్ట్రాన్ని రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. అమరావతి నిర్మాణ పనుల్లోనూ దోపిడీ. 2018లో ఐదేళ్ల కిందట చంద్రబాబు హయాంలో టెండర్లు పిలిచినప్పుడు పనుల విలువ రూ. రూ.36,000 కోట్లు. అప్పట్లో ఇప్పటికన్నా స్టీలు, సిమెంట్లు రేట్లు ఎక్కువ. అయినా కూడా ఆ రూ.36,000 కోట్ల విలువ ఈరోజు రూ.78,000 కోట్లకు పెంచేశారు. టెండర్లు రింగ్ ఫార్మ్ చేసి వాళ్ల కాంట్రాక్టర్లకే ఇచ్చుకుంటున్నారు. మొబలైజేషన్ అడ్వాన్సులు కొత్తగా ఇవ్వడం మొదలుపెట్టాడు. 10 శాతం మొబలైజేషన్ అడ్వాన్స్‌లు ఇవ్వడం, అందులో 8శాతం కమీషన్లుగా తీసుకోవడం.. ప్రభుత్వం చేసిన అప్పులన్నీ ఎక్కడకు పోతున్నాయో తెలియడంలేదు. గతంలో ఎందుకు జగన్ చేయగలిగాడు.. చంద్రబాబు ఎందుకు చేయలేకపోతున్నాడు?" అంటూ వైఎస్ జగన్ ప్రశ్నించారు.

**బాబు హయాంలో బటన్లు లేవు.. నేరుగా ఆయన జేబులోకే డబ్బులు**

"జగన్ నేరుగా బటన్ నొక్కి అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి వేసేవాడు. ఇప్పుడు చంద్రబాబు హయాంలో బటన్లు లేవు.. నేరుగా ఆయన జేబులోకే పోతున్నాయి. ఇదే విషయాన్ని ఎన్నికల సమయంలో మొత్తుకుని చెప్పాను. చంద్రబాబు నాయుడుని నమ్మడం అంటే చంద్రముఖిని నిద్రలేపడమే. ఈ రోజు ప్రతి ఇంట్లో చర్చ జరుగుతోంది. వీటికి సమాధానం చెప్పుకోలేక ప్రతిరోజూ డైవర్షనే. ఒక రోజు లడ్డూ, మరోరోజు బోటు.. ఇంకోరోజు ఐపీఎస్ అధికార్ల అరెస్టులు అంటూ డైవర్షన్లు

**ఇలాంటి పాలనే రాష్ట్రంలో జరుగుతోంది..**

..కరెంటు బిల్లులు షాక్ కొట్టేలా పెంచారు.. వీటి గురించి అడిగితే.. ఆయన చేసిన లిక్కర్ స్కాంను మరలా ఇంకొకరు మీద రుద్ది అరెస్టు చేస్తాడు. ఇలా ప్రతి రోజూ ఏదో ఒక సెన్సేషన్ క్రియేట్ చేసి దాన్నుంచి టాపిక్ డైవర్షన్ చేయడం పరిపాటిగా మారింది. రోమన్ రాజులు మీద ప్రజల్లో వ్యతిరేకత ఎక్కువగా వస్తుందని గ్లాడియేటర్స్‌ను పెట్టిన గేమ్స్ ఆడించేవాళ్లు. మనుషులు చేతుల్లో కత్తులు పెట్టి, జంతువులను పెట్టి.. చనిపోయేవరకు యుద్ధాలు చేయించేవారు. వాటని ప్రజలు చూసేలా చేసి వారిని మభ్యపెట్టి డైవర్ట్ చేసేవారు. దీంతో రాజు ఎలా పరిపాలన చేస్తున్నారో చర్చించడం మాని ప్రజలు ఆ ఆటలు గురించే చర్చించేవారు. మిగిలిన విషయాలు పక్కకు పోయేవి. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో పాలన జరుగుతుంది. ఎంతో మంచి చేసిన మనమే ప్రతిపక్షంలో కూర్చొన్నాం. ఇక ఏ మంచీ చేయకుండా, మోసం చేసిన చంద్రబాబు పరిస్థితి ఎలా ఉంటుందో చెప్పక్కరలేదు ..ఇంత మోసం చేసిన మనిషిని ప్రజలు సింగిల్ డిజిట్ రాని పరిస్థితుల్లోకి పరిమితం చేస్తారు.ఆ రోజు వస్తుంది. కచ్చితంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అఖండమైన మెజార్టీతో అధికారంలోకి వస్తుంది. ప్రతి కార్యకర్తకు.. మన ప్రభుత్వంలో మీ జగన్ 2.0లో తోడుగా ఉంటాడు అని హామీ ఇస్తున్నాను. ఈ రోజు కార్యకర్త ఎంతలా ఇబ్బంది పడుతున్నాడో చూస్తున్నాను" అని వైఎస్ జగన్ అన్నారు.

## పెరుగుతున్న బంగారం ధరతో...

# స్వర్ణకారుల అవస్థలు

**రాజమండ్రి :** బంగారం ధర లక్ష రూపాయలు దాటేసింది. పది గ్రాముల పసిడి త్వరలో లక్షా పాతికకు వెళ్తుందని అంచనా. బంగారం ధర ఆకాశాన్నంటుండటంతో మధ్యతరగతి ప్రజలు బంగారు వైపు చూసేందుకు జంకుతున్నారు. ముఖ్యంగా బంగారు వస్తువులు చేయించుకోవడానికి గోల్డ్ స్మిత్ వర్కర్స్ దగ్గరికి రావడం మానేశారు. దీంతో ఉన్న వ్యాపారం పోయి గోల్డ్ స్మిత్ వర్కర్లు డీలాపడ్డారు. ప్రస్తుతం తమ పరిస్థితి దయనీయంగా ఉందంటున్నారు స్వర్ణకారులు. స్వర్ణకారులు సాధారణంగా బంగారం, వెండి తోపాటు ప్లాటినం వంటి లోహాలను ఉపయోగించి ఆభరణాలు, ఇతర అలంకరణ వస్తువులను డిజైన్ చేయడం, క్రాఫ్టింగ్ చేయడం, మరమ్మతు చేయడం, సవరించడం వంటి పనులను చేపడతారు. ఒక బంగారు వస్తువు తయారు చేయాలన్నా.. వస్తువు రీప్లేస్‌మెంట్ చేయాలన్న చాలా నిశిత దృష్టి అవసరం. అలాంటి స్వర్ణకారుడు ఇప్పుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి మెయిన్ రోడ్ లో 700కి పైగా బంగారు షాపులు ఉన్నాయి. ఇందులో వందలాది మంది స్వర్ణకారులు పనులు చేసుకుంటున్నారు.తాజాగా పెరిగిన బంగారం ధరలతో బంగారం కొనుగోలు చేయలేక మధ్యతరగతి వారు కూడా కనీసం షాపులకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వమే మమ్మలను ఆదుకోవాలని కోరుతున్నారు. బంగారం ధరలు విపరీతంగా పెరుగుతున్నందున ప్రజలు బంగారు ఆభరణాలు తయారు చేయడానికి తమ వద్దకు రాక పనులు లేక స్వర్ణకారులు షాపులు వెలవెలబోతున్నాయి. స్వర్ణకారుల షాపుల వద్ద పనులు లేక కొన్ని షాపులు మూసేస్తే మరికొన్ని షాపుల వద్ద ఖాళీగా పనిలేక నిరాశతో ఉన్నారు.బంగారు ధరల పెరుగుదలను పరిగణనలోకి తీసుకుంటే ప్రజలు మునుపటి కంటే తక్కువ బంగారాన్ని కొనుగోలు చేస్తున్నారు. తత్ఫలి తంగా, స్వర్ణకారులు ప్రతికూలంగా ప్రభావితమవుతున్నాయి అంటున్నారు. చాలా మంది చేతి వృత్తులవారి జీవితాలు ఇబ్బందుల్లో పడ్డాయని, ఎన్నో ఏళ్ల అనుభవం ఉన్న సీనియర్ స్వర్ణకారులు విచారం వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకుల్లో స్వర్ణకారులకు లోన్లు రాక.. ఇటు పనులు లేక కొంతమంది ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారని వాపోతున్నారు. బంగారం ధర పెరుగుదలతోపాటు.. పెద్ద పెద్ద లగ్జరీష్ బంగారం షాపులు వచ్చేయడంతో పనులు బాగా తగ్గిపోయిని వాపోతున్నారు. ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకుని ఏదైనా భృతి ప్రకటించాలని కోరుతున్నారు రాజమండ్రి స్వర్ణకారులు.తూర్పుగోదావరి జిల్లాలో ఒక రాజమండ్రిలోనే వెయ్యి మందికి పైగా స్వర్ణకారులు ఈ సాంప్రదాయ వృత్తిపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్నారు. ఇక చుట్టుపక్కల స్వర్ణకారులైతే మరొక 3,000 నుంచి 4,000 మంది వరకు ఉంటారు. పూర్వపు ఉమ్మడి గోదావరి జిల్లాలో దాదాపు వేలాది మంది స్వర్ణకారులు పరిస్థితి ఇలాగే ఉందని అంటున్నారు. ఆభరణాల తయారీలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం రావడంతో ఈ వృత్తికి ప్రాధాన్యత తగ్గడం..

## టెక్నాలజీ వినియోగంతో రియల్ టైమ్‌లో సేవలు

-మొదటిపేజీ తరువాయి

భూ రికార్డుల డిజిటలైజేషన్ చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. కాగా.. 'ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్సఫర్మేషన్' అంశంపై సచివాలయంలో ఉన్నతాధికారులతో వర్క్‌షాప్ నిర్వహించారు. సీఎం చంద్రబాబు వర్క్‌షాప్‌కు హాజరై, ప్రారంభోపన్యాసం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల ఆవశ్యకత, పాలనలో వాటి వినియోగంపైన ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గనిర్దేశం చేశారు. గుడ్ గవర్నెన్స్ కోసం ఏఐ సహా నూతన టెక్నాలజీ వినియోగం, పౌర సేవల్లో మెరుగైన ఫలితాలు సాధించడంపై ప్రధానంగా చర్చించనున్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పౌర సేవల్లో టెక్నాలజీ వాడకం, ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలు, వచ్చే ఫలితాలపై కేస్ స్టడీస్ పరిశీలించనున్నారు. ఏయే విభాగాల్లో ఎటువంటి సాంకేతికను వినియోగించవచ్చు, ప్రస్తుతం ఉన్న సమాచారం ఆధారంగా సేవల్ని ఎలా విస్తృత పరచవచ్చు అనే దానిపై ప్రజంటేషన్ ఇచ్చారు. ఏఐ, ఎంఎల్, డీఎల్, చాట్ జీపీటీ, జెమిని, డేటా డ్రివెన్, ఎవిడెన్స్ బేస్డ్ గవర్నెన్స్, ఏఐ ప్లేబుక్, ఏఐ బేస్డ్ పైలెట్ ఐడియాస్ వంటి అంశాలపై ప్రత్యేక సెషన్స్ ఏర్పాటు చేశారు. వ్యవసాయం, విద్య, వైద్య, పట్టణాభివృద్ధి సహా వివిధ రంగాల్లో నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగాన్ని పలువురు నిపుణులు వివరించనున్నారు. రెండు రోజుల పాటు కొనసాగనున్న వర్క్‌షాప్‌లో మొదటిరోజు కార్యదర్శులు, రెండోరోజు విభాగాధిపతులు హాజరుకానున్నారు. ఈ వర్క్‌షాప్‌కు సీఎస్, డీజీపీ, వివిధ శాఖల అధికారులు, కేంద్ర ఐటీ శాఖ మాజీ సెక్రటరీ చంద్రశేఖర్ ఈ వర్క్‌షాప్‌కు హాజరయ్యారు. అలాగే వాద్వాని సెంటర్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ సీఈవో ప్రకాష్ కుమార్, డబ్ల్యుజీడీటీ డీన్ కమల్ దాస్‌తో సహా పలువురు నిపుణులు పాల్గొన్నారు.

## ఏపీలో కొత్త పెన్షన్లకు గ్రీన్ సిగ్నల్

-మొదటిపేజీ తరువాయి

పెన్షన్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. కొత్తగా ధరఖాస్తు చేసుకున్న వారికి పెన్షన్‌ను జూన్ నుండి అందజేస్తారు. కాగా, 2014- 19 మధ్య టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పెన్షన్ నమోదు ప్రక్రియ నిరంతరాయంగా జరిగేది. లబ్ధిదారులు వారంలో ఏ రోజైన సరే పెన్షను దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండేది. అధికారులు వాటిని ఏ వారానికి ఆ వారం పరిశీలించి నెలాఖరుకు పెన్షన్ జాబితాను సిద్ధం చేసేవారు. ఫలితంగా అర్హులైన లబ్ధిదారులకు ఆ మరుసటి నెల నుంచే పెన్షన్ పొందే అవకాశం ఉండేది. కానీ, 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ విధానానికి చెక్ పెట్టింది. ఆరు నెలలకు ఒకసారి మాత్రమే లబ్ధిదారుల జాబితాను రూపొందించే విధానం తీసుకొచ్చింది. ప్రతి ఏడాది జూన్, డిసెంబరు నెలల్లోనే జాబితా రూపొందిస్తామని తేల్చి చెప్పింది. అయితే, గడిచిన ఐదేళ్లలో ఒక్క సారి కూడా ఆ ప్రకారంగా జాబితాను రూపొందించిన దాఖలాలు లేవు. విద్యుత్, ఇన్‌కమ్ టాక్స్, ఫోర్ వీలర్, ఇళ్లు, పొలం తదితరాల పేరుతో వేలాదిమందిని పెన్షన్ పథకానికి అనర్హులను చేసి జగన్ ప్రభుత్వం తొలగించింది. అయితే, ఇలాంటి వారంతా కూటమి ప్రభుత్వంలో ఉపశమనం పొందుతున్నారు.

## వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లకు ప్రలోభాలు.. ప్రత్యేక విమానాలేంటి?: బొత్స

**విశాఖపట్నం:** ఏపీలో వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్ల ఆర్థిక మూలాల మీద దెబ్బ కొడతామని కూటమి నేతలు బెదిరించడం కరెక్ట్ కాదని మండిపడ్డారు ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ. రాజకీయాల్లో? ఇటువంటి సాంప్రదాయం మంచిది కాదని హితవు పలికారు. కూటమి నేతలు ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా మెజార్టీ కార్పొరేటర్లు వైఎస్సార్‌సీపీతోనే ఉన్నారని అన్నారు. ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ తాజాగా విశాఖలో వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా బొత్స మాట్లాడుతూ.. కశ్మీర్‌లో తీవ్రవాదుల కాల్పులు కారణంగా 26 మంది చనిపోవడం బాధాకరం. మన రాష్ట్రానికి చెందిన ఇద్దరు చనిపోవడం దురదృష్టకరం. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము. వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్ల ఆర్థిక మూలాల మీద దెబ్బ కొడతామని కూటమి నేతలు బెదిరించారు. నేనెప్పుడూ ఇటువంటి రాజకీయాలను చూడలేదు. రాజకీయాల్లో ఇటువంటి సాంప్రదాయం మంచిది కాదు. వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్ల కోసం ప్రత్యేక విమానాలను ఏర్పాటు చేశారు. 11 నెలల మేయర్ పదవి కోసం అవిశ్వాస తీర్మానం పెట్టారు. ఈ 11 నెలల కాలంలో ఏం చేస్తారో ప్రజలకు చెబుదాం. ఎన్ని ప్రలోభాలు పెట్టినా మెజార్టీ కార్పొరేటర్లు వైఎస్సార్‌సీపీతోనే ఉన్నారు. వారందరినీ అభినందిస్తున్నాను అంటూ వ్యాఖ్యలు చేశారు.

## ఏపీ బీజేపీ ఛీఫ్ కోసం పోటీ..

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్ష పదవికి భారీ స్థాయిలో పోటీ నెలకొంది. కూటమి అధికారంలో ఉంది. కేంద్ర ప్రభుత్వంలోనూ ఏపీ ఇంపార్టెన్స్ పెరిగింది. అమరావతి, పోలవరం నిర్మాణాలకు ప్రాధాన్యత దక్కుతోంది. ఈ కారణాలతో ఏపీ బీజేపీ అధ్యక్ష పదవి గతంలో కంటే ప్రాముఖ్యమైందిగా మారిపోయింది. అందుకే ఈసారి ఎన్నడూ లేనంతగా ఆ పదవి కోసం తీవ్రమైన పోటీ నెలకొంది. రాష్ట్రంలో ,కేంద్రంలో తమకున్న పలుకుబడి దృష్ట్యా ఎవరికీ వారు తమ ప్రయత్నాలు మొదలుపెట్టారు.ఇప్పటికే రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలుగా ఉన్న దగ్గుబాటి పురందేశ్వరికే మరోసారి ఆ బాధ్యతలు అప్పగించే ఆలోచనలో బీజేపీ అధిష్ఠానం ఉన్నట్టు ప్రచారం సాగుతోంది. కేంద్రంలో కీలక పదవికి ఆమెను తీసుకు వెళ్లాలని భావించినా 2024 ఎన్నికల సమయంలో కీలకంగా ఆమె వ్యవహరించడం ఎన్టీఆర్ కుమార్తె అనే సెంటిమెంట్ ప్రజల్లో ఉండడం టిడిపి నేతలు, జన సైనికులు కూడా ఆమెతో గౌరవంగా ఉండడం పార్టీకి కలిసి వస్తుందని కేంద్ర స్థాయి నేతలు భావిస్తున్నారు. ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేని పనితీరు మరోసారి కలిసి వచ్చే ఛాన్స్ ఉంది. ఇటీవలే ఆమె కుటుంబంతో నారా కుటుంబం కూడా కలిసిపోయిన పరిస్థితులు బేరీజు వేసుకుని పురందేశ్వరికే మరికొంత కాలం పార్టీ బాధ్యతలు అప్పజెప్పాలని కేంద్ర బీజేపీలోని ఒక వర్గం భావిస్తోంది.ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న వ్యక్తుల్లో విజయవాడ వెస్ట్ ఎమ్మెల్యే సత్యనారాయణ చౌదరి అలియాస్ సుజనాచౌదరి ఒకరు. 2019 ఎన్నికల్లో టిడిపి ఓటమి తర్వాత తప్పనిసరి పరిస్థితుల్లో బీజేపీలో చేరిన ఆయన అప్పటి నుంచి పార్టీకి నమ్మకంగా పని చేస్తూ వస్తున్నారు. ఆర్థికంగా సామాజికంగా బలమైన వ్యక్తి కావడంతోపాటు కేంద్ర స్థాయిలో పలుకుబడి కూడా గట్టిగానే ఉంది. 2024 ఎన్నికల్లో చాలా కీలకంగా వ్యవహరించిన ఆయనకు టిడిపి హైకమాండ్‌తో కూడా దగ్గర పరిచయాలు ఉన్నాయి. అంతేకాకుండా ఇటీవల వైసీపీలో నుంచి బయటికి వచ్చిన ఒక కీలక నేత ఆ నిర్ణయం తీసుకునేలా చక్రం తిప్పింది సుజనా చౌదరే అని త్వరలోనే ఆ వ్యక్తి బిజెపిలో చేరతారని ఏపీ రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. ఈ ప్రచారంలో వాస్తవం ఎంత ఉన్నా సుజనా చౌదరికి బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి అప్పజెప్పినట్లయితే పార్టీని బలోపేతం చేసేలా కీలక వ్యక్తులను ప్రముఖులను పార్టీ వైపు ఆకర్షించేలా చేయగల సమర్థత సుజనా చౌదరికి ఉందని ఆయన వర్గం చెబుతూ వస్తోంది. సుజనా చౌదరి కూడా ఆ దిశగా తన ప్రయత్నాలు ముమ్మరం చేశారన్న సంకేతాలు అందుతున్నాయిబిజెపి ఈసారి రాయలసీమనేతకు రాష్ట్ర అధ్యక్ష పదవి కట్ట పెట్టాలంటే అది దక్కేది విష్ణువర్ధన్ రెడ్డికే. ఇప్పటికే ఆ దిశగా తన ప్రయత్నాలు తీవ్రతరం చేశారాయన. యువనేత కావడం ప్రత్యర్థులకు సీరియస్‌గా సమాధానం చెప్పడం పార్టీకి విధేయుడుగా ఉండడం ఇవన్నీ ఆయనకి కలిసి వచ్చే అంశాలు కాగా.. కాస్త దూకుడు స్వభావం చిక్కులు తెచ్చి పెడుతూ ఉంటుంది. కానీ ఎలాగైనా బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం తన వంతు ప్రయత్నం ఆయన ముమ్మరంగా చేస్తున్నారు బీజేపీ కేంద్ర నాయకత్వం వద్ద అత్యంత పలుకుబడి గల వ్యక్తి. కేంద్ర విధానాలపైన రాష్ట్ర సమస్యలపైన లోతైన అవగాహన ఉన్న వ్యక్తి ఈయనే. 2024 ఎన్నికలకు ముందే ఏపీకి షిఫ్ట్ అయిన జీవీఎల్ నరసింహారావు కొంతకాలం పాటు వైజాగ్‌కు మాత్రమే పరిమితం అయిపోయారు. ఇప్పుడు మారిన పరిణామాల దృష్ట్యా రాష్ట్ర రాజకీయాల్లో కీలక బాధ్యతలు నిర్వహించాలని భావిస్తున్నారు. పైపెచ్చు మొదటి నుంచి బిజేపీతోనూ సంఘ్ పరివార్‌తోనూ లోతైన సంబంధాలు కలిగి ఉన్న వ్యక్తిగా జివిఎల్ బిజెపి కేంద్ర నాయకత్వం దృష్టిలో గుడ్ లుక్స్‌లో ఉన్నారు. బిజెపి రాష్ట్రంలో కష్టకాలంలో ఉన్న సమయంలోనూ నిబద్ధతతో పనిచేసిన వ్యక్తిగా మాధవ్‌కు గుర్తింపు ఉంది. గతంలో విపక్షంలో ఉన్నప్పుడు ఎమ్మెల్సీగా ప్రజా సమస్యలపై మాట్లాడిన అనుభవం ఉంది. వివాదరహితుడు కావడంతోపాటు ఉత్తరాంధ్రకు చెందిన నాయకుడిగా ఉన్న పేరు అందరితో కలిసిపోయే మనస్తత్వం మాధవ్‌కు ప్లస్ పాయింట్స్. మంచివాడు సమర్థుడు అనే పేరు ఉన్నా మిగిలిన వారితో పోలిస్తే కేంద్ర నాయకత్వం దగ్గర రాష్ట్ర అధ్యక్షుడు పదవి

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక
RNI No: APTEL/2020/15905



తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# మహాసముద్రం కుటుంబం వెన్నంటే -నా ప్రయాణం..?

## -వైయస్సార్సీపి సీనియర్ నాయకులు ఆనగంటి హరికృష్ణ

శ్రీరంగరాజపురం :స్వర్ణసాగరం: ఏప్రిల్ ((24)

గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో మహాసముద్రం అనే పేరు వింటేనే గుర్తుకు వచ్చేది మాజీ ఎంపీ జ్ఞానేంద్రి రెడ్డి , దయాసాగర్ రెడ్డి అని, అలాంటి కుటుంబం వెంట మా తల్లి గారైన మాజీ మంత్రి, స్వర్గీయ గుమ్మడి కుతూహలమ్మ ప్రయాణం కొనసాగిందని, ఆ కొనసాగింపు ఇక భవిష్యత్తులో కూడా ప్రయాణం కొనసాగిస్తానని వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఆనగంటి హరికృష్ణ ధీమా వ్యక్తం చేశారు. గురువారం గంగాధర నెల్లూరు నియోజకవర్గం, పెనుమూరు మండలం ,పులికల్లు గ్రామంలో మహాసముద్రం నరసింహారెడ్డి మృతి చెంది ఏడాది పూర్తయిన సందర్భంగా వారి చిత్రపటానికి నివాళులర్పించే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి కార్యకర్తలతో కలిసి ఆయన మాట్లాడారు. తమ కుటుంబం అంటే స్వర్గీయ మాజీ మంత్రి గుమ్మడి కుటుంబం గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో 40 సంవత్సరాలు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉంటూ, ప్రజలకు అండగా ఉంటూ, ప్రజా సమస్యలను అప్పటికప్పుడే నివృత్తి చేసిందన్నారు. తమ కుటుంబం ఏనాడు ఆస్తిపాస్తుల కోసం ప్రాకుడలేదన్నారు .ఇకను గంగాధర్ నెల్లూరులో రాజకీయ ప్రయాణం కొనసా గించి మా అమ్మ పాలన అంది స్తా నని కార్యకర్తలకు పిలుఎ ునిచ్చారు. రానున్న కాలంలో మహా సముద్రం కుటుంబం వెంటనే తన ప్రయాణం కొనసాగించడమే కాకుండా ,మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి సూచనల మేరకు పార్టీకి సిరసావహించి పని చేస్తానని తెలిపారు. అందుకు ప్రతి నాయకులు, కార్యకర్తలు, తన వెంట ఉండి , వారు ఇచ్చే సూచనలను పరిగణలోనికి తీసుకొని ప్రజా శ్రేయస్సుకోసం పరితఎస్తానని పేర్కొన్నారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో నిరుపేదలకు సంక్షేమ పథకాలు అమలు చేసి వారి కుటుంబంలో దీపం వెలిగించారని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పాలనలో అలాంటి పథకాలు ఎక్కడా కాన రాలేదని, దీనంతటిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్టీ అధ్యక్షులు పేట ధనుంజయ రెడ్డి, పెనుమూరు జేఏసీ కన్వీనర్ హరి, భీమ్ శంకర్ రెడ్డి, ఇనాన్ కొత్తూరు మాజీ ఎంపీటీసీ మునిరత్నం రెడ్డి, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# గ్రీవెన్స్ డే ని సద్వినియోగం చేసుకోండి ఎం.ఎల్.ఎ డాక్టర్ కలికిరి మురళీమోహన్

ఐరాల ,ఏప్రిల్ 24 స్వర్ణ సాగరం



పూతలపట్టు నియోజకవర్గ ప్రజలందరికీ ఒక ముఖ్యమైన సమాచారం.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గ్రీవెన్స్ డే కార్యక్రమం ప్రతి శుక్రవారం చిత్తూరులోని పూతలపట్టు శాసనసభ్యులు కార్యాలయంలో జరుగును.శుక్రవారంసమయం: ఉదయం 11:30 గంటలకు స్థలం: పూతలపట్టు శాసనసభ్యులు కార్యాలయం, కొంగారెడ్డిపల్లె, లక్ష్మీ నగర్ కాలనీ, (ఎస్పీ బంగ్లా సమీపంలో) చిత్తూరు.ఈ గ్రీవెన్స్ డే లో పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ పాల్గొంటారు. ఈ అవకాశం ద్వారా పూతలపట్టు నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలు, విన్నపాలు మరియు అభ్యర్థనలను నేరుగా శాసనసభ్యుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కార మార్గాలను పొందవచ్చు.సమస్యలను స్వయంగా వ్యక్తపరచుకునే ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ తెలియజేశారు.

# ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ ఆవిర్భావ దినోత్సవం ఎంపీడీవో నాగరాజ్



పూతలపట్టు స్వర్ణ సాగరం ఏప్రిల్ 24

పూతలపట్టు స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో గురువారం ఎంపీడీవో నాగరాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎంపీడీవో నాగరాజు మాట్లాడుతూ జాతీయ పంచాయతీరాజ్ ఆవిర్భావ దినోత్సవం 1993 వ సంవత్సరమున గ్రామపంచాయతీలు ఆవిర్భావ దినోత్సవం గా ఏర్పాటు చేయడమైనది సుమారు 32 సంవత్సరాలుగా ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని పంచాయతీ కార్యాలయం నందు స్థానిక మండల కార్యాలయం నందు ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు ఈ ఆవిర్భావ ముఖ్య ఉద్దేశం గ్రామపంచాయతీలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని ముఖ్య ఉద్దేశం గ్రామపంచాయతీలు అభివృద్ధి చెందినట్లయితే దేశం కూడా అభివృద్ధి చెందినట్లు అని ఈ యొక్క ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి శ్రీనివాసులు మండల వెలుగు ఏపిఎం సింగన్న ఏపీఓ హిందు మండల సిబ్బందులు పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బందులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు ను మహా కుంభాభిషేకానికి ఆహ్వానం

## ఆలయ ధర్మకర్త గోవిందరాజు జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్

మడకశిర స్వర్ణ సాగరం ఏప్రిల్ 24



మడకశిర నియోజకవర్గం లోని రోళ్ళ మండం కొత్త తిరుపతి గా పేరు గాంచిన కొత్తపాళ్యం గ్రామంలో ఈనెల 30 న వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా శ్రీదేవి గోదాదేవి సమేత వెంకటేశ్వరస్వామి వారి మహా కుంభాభిషేకం తోపాటు కే. టి. డి. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భూమి పూజ కార్యక్రమానికి రావాలని గురువారం ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు గోవిందరాజు, బిజెపి కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ మడకశిర శాసనసభ్యులు టిటిడి బోర్డు సభ్యులు ఎం ఎస్ రాజుని అనంతపురంలోని అతని స్వగృహం లో కలిసి ఆహ్వానించారు. కార్యక్రమానికి ఆలయ ధర్మకర్త గోవిందరాజు లు కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇన్చార్జ్ చంద్రశేఖర్. దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవ సభకు హాజరైన విలుకానిపల్లి సర్పంచ్ పావని కుటుంబ సభ్యులు

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 24



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం డిప్యూటీ ముఖ్యమంత్రి కే. పవన్ కళ్యాణ్ అధ్యక్షతన సి కె కన్వెన్షన్స్ మంగళగిరి నందు జరిగిన జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం కార్యక్రమం లో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ఆహ్వానం మేరకు విలుకానిపల్లి సర్పంచ్ గోపిరెడ్డి పావని, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి గోపిరెడ్డి వెంకటేష్ యాదవ్, మరియు విలుకానిపల్లి పంచాయతీ కార్యదర్శి మురళి కృష్ణ కార్యక్రమం లో పాల్గొన్నారు , పై కార్యక్రమం లో రాష్ట్ర ప్రభుత్వం యొక్క వివిధ శాఖ కు సంబందించిన కమిషనర్స్, సెక్రటరీస్, ఐఏఎస్ ఆఫీసర్స్, జిల్లా పంచాయతీ ఆఫీసర్స్, ఎంపీడీఓ, జడ్పీటీసీ, ఎంపీటీసీ పాల్గొనడం జరిగినది

# ఆచార్యా ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయము నందు 29 మరియు 30 వ తేదీలలో ఆంగ్రు వజ్రోత్సవాలు-



నెల్లూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 24

ఆచార్యా ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయము ఆవిర్భావం చెంది (1962 – 2024 ) 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గుంటూరు సమీపంలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం లాంఫామ్ లో ఈ నెల 29 , 30 తేదీలలో వజ్రోత్సవ వేడుకలను నిర్వహించనున్నారు. చిన్న కమతాల్లో సుస్థిరమైన నికర ఆదాయం పొందగలిగే సాంకేతిక పరిజ్ఞానంపై సదస్సు జరుగుతుందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుంచి రైతులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొంటారన్నారు. రైతు సదస్సుతో పాటు వివిధ వ్యవసాయ అనుబంధ శాఖల సాంకేతికతను ప్రదర్శించడానికి స్టాళ్లు ఏర్పాటు చేస్తారు. రైతులు భారీగా పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఈ కార్యక్రమానికి హాజారు అవ్వాలని ఆసక్తి ఉన్న నెల్లూరు జిల్లా రైతులు కృషి విజ్ఞాన కేంద్రం,నెల్లూరు నందు 9989623828,7981644675 నెంబర్ కు కాల్ చేసి పేరు నమోదు చేసుకోవాల్సిందిగా కార్యక్రమ సమన్వయ కర్త డాక్టర్ జి లలిత శివజ్యోతి కోరుచున్నారు. కృషి విజ్ఞాన కేంద్రం నెల్లూరు నుండి రెండు బస్సులను ఏర్పాటు చేయడం అయిందన్నారు.

# పచ్చాలమ్మ కాలనీలో ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటుచేసిన ఇండస్ కాఫీ కంపెనీ.

## RO ప్లాంట్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఇండస్ కాఫీ కంపెనీ డైరెక్టర్ - హరేంద్రనాథ్ తర్పదార్.

## ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటుకు చొరవ చూపిన చెన్నకేశవులని అభినందించిన గ్రామస్తులు.

బుచ్చినాయుడు కండ్రిగ స్వర్ణ సాగరం ఏప్రిల్ 24

బుచ్చినాయుడు కండ్రిగ మండలం పచ్చాలమ్మ కాలనీలో గురువారం ఇండస్ కాఫీ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ వారు ఏర్పాటుచేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను కంపెనీ డైరెక్టర్ హరేంద్రనాథ్ తర్పదార్, ఏజీఎం రమేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. పచ్చలమ్మ కాలనీకి చెందిన గాలి చెన్నకేశవ నాయుడు ఇండస్ కాఫీ కంపెనీ మేనకూరు నందు పనిచేస్తున్నాడు, చెన్నకేశవ తన ఊరికి ఆర్వో వాటర్ ప్లాంట్ అవసరం ఉందని కంపెనీ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లగా,వారు 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయంతో ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన కంపెనీ యాజమాన్యానికి చెన్నకేశవ మరియు గ్రామస్తులు ధన్యవాదాలు తెలియ పరిచారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుధాకర్ నాయుడు, కన్నయ్య నాయుడు, మునిచంద్ర నాయుడు, మధు నాయుడు, కార్తీక్ నాయుడు, వీర రాఘవులు, పల్లమాల సర్పంచ్ రవణమ్మ, పచ్చాలమ్మ గుడి చైర్మన్ సురేష్ యాదవ్, గ్రామస్తులు మొదలగు వారు పాల్గొన్నారు...



# అభివృద్ధి పనులను శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి



కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్24

అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నానని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. కనిగిరి పట్టణంలో గురువారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పలు అభివృద్ధి పనులకు 5వ వార్డులో 15లక్షలు,7వ వార్డులో 4లక్షలు,8 వ వార్డులో 16లక్షలుతో కూడిన సిమెంట్ మురుగు కాలువలు శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ కమిషనర్ దానియేలు జోసెఫ్ తహసీల్దార్ శివశంకర్ వార్డు కౌన్సిలర్స్ దేవరాజు తమ్మనేని సుజాత,కనిగిరి పట్టణ టీడీపీ అధ్యక్షులు తమనేని శ్రీనివాసులు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి



కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 24

మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించడమే కూటమి ముఖ్య లక్ష్యమని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. గురువారం కనిగిరి పట్టణంలోని ఆర్టీసీ డిపో నందు నూతనంగా మూడు కొత్త సర్వీస్ బస్సులను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ప్రత్యేక చర్యలు చేపడుతుందని ఆయన పేర్కొన్నారు.ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.నూతన ఆర్టీసీ బస్సులను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శివ శంకర్ కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ డిపో మేనేజర్, కనిగిరి టీడీపీ పట్టణ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసుల రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రిబుల్ ఐటీ కోసం భూములు పరిశీలన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి



కనిగిరి స్వర్ణసాగరం ఏప్రిల్ 24

కనిగిరి మండలం బల్లిపల్లిలో ట్రిబుల్ ఐటీ కళాశాల నిర్మాణం కోసం భూములను ట్రిబుల్ ఐటీ డైరెక్టర్ భాస్కర్ పటేల్ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో కలిసి గురువారం ఆయన పర్యటించారు. బల్లిపల్లి లో అందుబాటులో ఉన్న 250 ఎకరాలు ప్రభుత్వ భూమిని ట్రిబుల్ ఐటీ డైరెక్టర్ భాస్కర్ పటేల్ పరిశీలించారు.నీటి వసతులు మౌలిక వసతులు అన్ని వసతులను పరిశీలించి నివేదికను ప్రభుత్వానికి పంపుతామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శివశంకర్,ఆర్ ఐ సుధాకర్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పంచాయతీ రాజ్ దినోత్సవం

కాణిపాకం ఏప్రిల్ 24 స్వర్ణ సాగరం



జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా కాణిపాకం గ్రామ పంచాయతీ నందు పంచాయతీ రాజ్ దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి ప్రమీల, సచివాలయం సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, మహిళా సంఘా సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం



స్వర్ణసాగరం తవణంపల్లి ఏప్రిల్ 24,

ఎందరో మహానుభావులు ఆలోచన గాంధీజీ కన్న కలల గ్రామ స్వరాజ్యం అమల్లోకి వచ్చిన రోజు జాతీయ పంచాయతీరాజ్ నోత్సవం అని మండల అధ్యక్షుడు పట్నం ప్రతాప్ రెడ్డి, ఎంపీడీవో రెడ్డి బాబు పేర్కొన్నారు. గురువారం తవణంపల్లి మండల పరిషత్ కార్యాలయంలో అత్యంత ఘనంగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని అలాంటి గ్రామాల అభివృద్ధిలో ప్రభుత్వ సిబ్బంది మరియు ప్రజలకు అందుబాటులో ఉండి తమ వంతు అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రెడ్డి బాబు జడ్పిటిసి భారత్ మధు కుమార్ పంచాయతీ రాజ్ ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు అండగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్



ఇందుకూరుపేట స్వర్ణ సాగరం ఏప్రిల్ 24

కోవూరు నియోజక వర్గ శాసన సభ్యురాలు మరియు టీటీడీ బోర్డ్ మెంబర్ వేమిరెడ్డి ప్రశాంతమ్మ స్ఫూర్తి తో స్థాపించిన అమ్మ చరిత్రబుల్ ట్రస్ట్ తరుపున ప్రశాంతమ్మ చేతుల మీదుగా కుడితిపాలెం గ్రామం లో 591 మార్కులు వచ్చిన షేక్.నేహా ఫర్హాత్ కి మరియు.. 586 మార్కులు వచ్చిన నెల్లూరు. హారిక కు అమ్మ చరిత్రబుల్ ట్రస్ట్ వ్యవస్థా పకుడు దొడ్ల మల్లికార్జున్ మరియు శ్రీలేఖ ఒక్కక్కరికి 5 వేల రూపాయలు బహుకరించారు.. ఈ కార్యక్రమం లో ఎంఈఓ సునీల్ హెడ్ మాస్టర్ సదానందం , పీఈటి ముజీర్ , కుడితిపాలెం గ్రామం టిడిపి అధ్యక్షులు అప్పాని. శ్రీనివాసులు పాల్గొన్నారు...

## జమ్మూ కాశ్మీర్ పహల్గాం లో జరిగిన ఉగ్ర వాద దాడిలో మృతి చెందిన భారతీయ పౌరులకి సంతాపం



సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి

ముత్తుకూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 24

లిభారతదేశం అన్న , భారత సైన్యం అన్న భారతీయుల అన్న వణుకు పుడుతున్న తీవ్రవాదులారా.. భారత ఆర్మీ యూనిఫామ్ లో వచ్చి అమాయకుల ప్రాణాలు తీయడం కాదు దమ్ము ధైర్యం ఉంటే పోరాటం చేయగలిగే సత్తా ఉంటే ధైర్యంగా ముందుకు రావాలి తప్ప అమాయకులైన భారతీయ యాత్రికులని కాల్చి చంపటం పిరికితనం.లిఇప్పటికే భారతీయ సైన్యం ఇద్దరిని వేరీ పారేసింది మిగిలిన నలుగురిని కూడా మట్టు పెడుతుంది భారత సైన్యం ఉగ్రవాదులకి ఎవరైతే మద్దతు తెలియజేశారో వారి అంతు కూడా చూస్తుంది.లినేడు పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు ఈ మూడు రోజులు పాటు కూడా సంతాప దినాలను జనసేన పార్టీ ఆధ్వర్యంలో కొనసాగిస్తాం.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు, ముత్తుకూరు మండల అధ్యక్షుడు మనుబోలు గణపతి,సందూరి శ్రీహరి, ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, అశోక్, గిరీష్, సుమన్, మస్తాన్, రహమాన్, చిన్న, పాల్గొన్నారు

## సాయినాధునికి ప్రత్యేక పూజలు

మందిర నిర్మాణ కర్తలు ఉచ్చూరు హరనాథ్ రెడ్డి, శోభారాణి దంపతులు

300 మంది భక్తులకు అన్నదానం

స్వర్ణ సాగరం ఓజిలి ఏప్రిల్ 24:



మండల పరిధిలోని మానమాల సాయిబాబా మందిరంలో మందిర

నిర్మాణ కర్తలు ఉచ్చూరు హరనాథ్ రెడ్డి, శోభారాణి దంపతులు సాయిబాబాకు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం కాగడ హారతి సాయినాథుని మేల్కొల్పి కాకఢా హారతి తో పూజలను ప్రారంభించారు. ఆలయ నిర్మాణకర్తలు కట్టా విష్ణువర్ధన్ రెడ్డి, సాయి సుజన రెడ్డి గోత్రనామాలపై పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సాయిబాబా కు అభిషేకాలు హారతులు ఇచ్చి విఘ్నేశ్వర స్వామి, దత్తాత్రేయ స్వామి, శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయినాథుని పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. మధ్యాహ్నం సాయి సుజనా, విష్ణువర్ధన్ రెడ్డి లు ఉభయ కర్తలు గా వ్యవహరించి 300 మందికి అన్నసంతర్పణ నిర్వహించారు. సాయంత్రం ధూప్ హారతి తో సాయినాథునికి పూజలు చేశారు. రాత్రి పల్లకి ఉత్సవం వైభవంగా నిర్వహించారు. సేజ్ హారతి నిర్వహించి భక్తులకు సాయిబాబా దర్శనం కల్పించి తీర్థప్రసాదాలను వితరణ చేశారు.

# పాడి రైతులకు మేలు చేయండి

– పశుసంవర్ధక శాఖ ఏడీలతో ఎమ్మెల్యే ప్రశాంతమ్మ సమీక్ష

ఇందుకూరుపేట స్వర్ణ సాగరం ఏప్రిల్ 25

కోవూరు నియోజకవర్గంలో పాడి రైతులకు మేలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. గురువారం నెల్లూరులోని విపిఆర్ నివాసంలో పశుసంవర్ధక శాఖ ఏడీలు, పశువైద్యశాల డాక్టర్లతో ఆమె సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన దానా అంశం, పాడి అభివృద్ధిపై సమీక్షలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వం నూతనంగా అందిస్తున్న పశువుల దానాపై ఎమ్మెల్యే ప్రశాంతిబరెడ్డి గారు ఆరా తీశారు. ప్రస్తుతం మండలానికి 5.6 టన్నుల ఫీడ్ అందనుందని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ప్రస్తుతానికి ఒక్కో పాడి రైతుకు ఒక బ్యాగ్ చొప్పున అందిస్తామని వివరించారు. పశువుల దానాకు సంబంధించి ఎక్కడ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రతి మండలానికి ఫీడ్ అందేలా చూడాలన్నారు. పాడి రైతులకు ప్రభుత్వం అందిస్తున్న దానాపై అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని ఆమె తెలియజేశారు. అదేవిధంగా నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టిన మినీ గోకులాల పురోగతిపై ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఆరా తీశారు. మినీ గోకులాలు త్వంగా పూర్తయ్యేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని కోరారు. అలాగే అధికారులు ప్రజలు స్థానిక నాయకులతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఇందుకూరుపేట ఏడి మురళీకృష్ణ బుచ్చిరెడ్డిపాలెం మండల ప్రసన్నాంజనేయరెడ్డి



కోవూరు కృష్ణమోర్య మారియ అలాగే పశు వైద్యశాలల డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రానైట్ పరిశ్రమను ఆదుకోండి

ఎమ్మెల్యే ఏలూరి ఆధ్వర్యంలో భూగర్భ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కు వినతి

మంత్రి కొల్లు రవీంద్ర తో ఎమ్మెల్యే ఏలూరి భేటీ

పర్చూరు స్వర్ణ సాగరం, ఏప్రిల్ 24:

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో గ్రానైట్ పరిశ్రమ రాష్ట్రానికి తలమానికంగా నిలుస్తుందని, గ్రానైట్ పరిశ్రమ తీవ్ర సంక్షోభనికి గురైందని గ్రానైట్ పరిశ్రమకు అండగా నిలిచి ఆదుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో గ్రానైట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు భూగర్భగనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కు వినతిపత్రం అందజేశారు. గురువారం మంత్రి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలూరితో కలిసి నేతలు గ్రానైట్ సమస్యలపై చర్చించారు. సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా వినతి పత్రంలో మంత్రి దృష్టికి తీసుకొచ్చిన అంశాలు ఇలా... ఉమ్మడి ప్రకాశం జిల్లా లో ఉన్న సమయంలో స్లాబు సిస్టం ప్రారంభ సమయంలో కలర్ గ్రానైట్ కి 22 క్యూబిక్ మీటర్స్ కు రాయల్టీ గెలాక్సీ సమానంగా రూ.27,000/–లు నిర్ణయించి వసూలు చేస్తున్నారు. కానీ రాష్ట్రమంతా కలర్ గ్రానైటికి రూ.22,000/–లు వసూలు చేస్తున్నారు. మా బాపట్ల జిల్లా గ్రానైట్ పరిశ్రమల వారికి 22 మీటర్లకు రూ.22,000/–లు వసూలు చేసే విధంగా ఉత్తర్వులు జారీ చేసి మా పరిశ్రమను ఆదుకోవాలన్నారు. గ్రానైట్ పలకలు విక్రయించే సమయంలో గ్రానైట్ పలకల కొలతలు వేసే క్రమము నందు పొడవు నందు 6 మరియు వెడల్పు నందు 3 అంగుళాల చొప్పున అలవెన్సు (భత్యము) ఇచ్చుట ఆనవాయితీ. మేము గ్రానైట్ పలకల రవాణా చేసే సమయంలో ఈ అలవెన్సును కూడా డిపార్ట్మెంట్స్ వారు (మైనింగ్ % జియస్టీ) పరిగణనలోకి తీసుకొని భారీగా ఆపరాధ రుసుములు వేస్తున్నారు. కావున టన్నుకు 140 లేక 150 అడుగులు వస్తుంది. వీటిలో ఏదో ఒక విధముగా డిపార్టుమెంటు వారికి తగు ఉత్తర్వులు ఇప్పించి మా ఇబ్బందులు తొలగించాలన్నారు. ప్రస్తుతము స్లాబు సిస్టం నందు మేము రాయల్టీ చెల్లించిన తరువాత ఆ నెల చివరి వరకు మాత్రమే బ్లాకులు రవాణా చేసుకొనుటకు మాకు గడువు వున్నది. ఒక్కొక్కసారి వాతావరణము వల్ల కానీ లారీలు కొరత వల్ల కానీ నిర్ణయించిన గడువులో మేము బ్లాకులు రవాణా చేసుకోపోవటం వలన రాయల్టీ వ్యర్థమగుచున్నది. కావున బ్లాకులు రవాణా చేసుకొను గడువు కనీసం 3 నెలలుగా పొడిగించాలన్నారు. గత 10 సం?ల నుండి గ్రానైట్ పరిశ్రమ బాగా అభివృద్ధి చెంది పరిశ్రమలు బాగా ఏర్పడ్డాయి. మరియు నూతన మల్టీ కటర్స్ వచ్చి ఉన్నవి. గతంలో ఒక క్యూబిక్ మీటరుకు 350 ච.అడుగులు ఇచ్చియున్నారు. ఈ కొత్త మల్టీ కటర్ల వలన అది సుమారుగా 450 చ.అడుగులకి పెరిగినది. కావున మేము రవాణా చేసుకునే ముడిరాళ్ళకు ఈ అదనపు చ.అడుగులకు పరిమితులతో సంబంధం లేకుండా %ూవీ=% ద్వారా గానీ, లేక ఇతర విధానం ద్వారా గానీ రవాణా చేసుకొనేందుకు అనుమతులు ఇప్పించాలన్నారు.. శ్లాబు సిస్టెం నందు మేము క్వారీ నుంచి వినియోగించుకునే రాయి కొలతలు నిబంధనలు లేకుండా అన్ని సైజుల రాళ్ళకు పర్మిట్లకు అనుమతించాలన్నారు. నిర్దేశించిన పర్మిట్లు వినియోగించుకున్న తరువాత మాకు అవసరమైన పర్మిట్లు శ్లాబు సిస్టం ధర ప్రకారంగా అదనంగా ఇప్పించినట్లయితే తద్వారా ప్రభుత్వమునకు ఆదనపు ఆదాయం లభించగలదు. పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయన్నారు.



## తడ రైతు సమస్యల పై ఆరా ! జిల్లా కలెక్టర్





స్వర్ణ సాగరం,తడ/సూళ్లూరుపేట ఏప్రిల్ 24

: క్షేత్ర పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ తడ మండలంలోని తడకండ్రిగ మజరా బోడిలింగాలపాడు గ్రామాన్ని సూళ్లూరుపేట ఆర్డీఓ కిరణ్మయితో కలిసి సందర్శించడం జరిగింది.సదరు గ్రామానికి చెందిన రెవెన్యూ సదస్సు గ్రీవెన్స్ లో అంద చేసిన తడ మండలంలోని తడకండ్రిగ గ్రామపంచాయతీకి చెందిన చిలమత్తూరు నటరాజన్,సుందరం అన్నదమ్ములకు చెందిన 13 సెంట్లు పొలానికి సంబంధించి పట్టాదారు పాస్ పుస్తకం కోసం రెవెన్యూ సదస్సులలో అర్జీ ఇవ్వగా రెవెన్యూ సదస్సులో వచ్చిన సమస్యకు పరిష్కారంగా ఆయన 13 సెంట్లు పొలానికి పట్టాదారు పాసు పుస్తకం అందించడం జరిగింది.రెవెన్యూ సదస్సులో వస్తున్న సమస్యల పరిష్కారం పొందగా తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ స్వయంగా వారిని కలిసి పాస్ పుస్తకం గురించి తెలుసుకొని వారికి అందజేశారు తెలిపారు.సాలిడ్ వెల్త్ ప్రాసెసింగ్ సెంటర్ షెడ్,కూరగాయల మార్కెట్ కొరకు గవర్నమెంట్ ల్యాండ్ కావాలని తడ కండ్రిగ సర్పంచ్ తుమ్మా జయప్రద కోరగా సానుకూలంగా స్పందించి,తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరలో పరిష్కారానికి కృషి చేస్తానని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు తెలిపారు.

## పర్యాటకులపై ఉగ్ర చర్య హేయం





స్వర్ణసాగరం %–% శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి:జమ్ము కాశ్మీర్‌లోని పహల్గమ్‌లో పర్యాటకులను పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు చంపడం హేయమైన చర్య అని శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు డాక్టర్. కోటేశ్వరబాబు, ప్రధాన కార్యదర్శి హరీష్ రాయల్, అన్నారు. శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక పెండ్లిమండపం వద్ద కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా సమాజానికి పెనుముప్పుగా మారిన తీవ్రవాదాన్ని సమూలంగా నాశనం చేయకపోతే మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. తీవ్రవాదాన్ని అంతమొందించడానికి ప్రతి ఒక్కోరూ సమిష్టిగా పోరాడాలన్నారు.ఇలాంటి దుశ్చర్యలు దేశాన్ని కుదిపేయలేవని మన సైనికుల ధైర్యం, ప్రజల ఐక్యత వాటికి బలమైన సమాధానం విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ క్యాబినెట్‌లో తీసుకున్న నిర్ణయం హర్షణీయమన్నారు. పాకిస్థానీలు ఇండియాలో ఎక్కడా ఉండకుండా వెళ్లిపోవాలని ఆదేశాలు ఇచ్చారన్నారు. దీనిని ప్రపంచ దేశాలు కూడా అమలు చేసి ఉగ్రవాద నిర్మూలనకు భారత దేశానికి సహకరించాలన్నారు. ఉగ్రచర్యలో మృతి చెందిన కుటుంబాలకు మనోధైర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మార్టూరు సమగ్రాభివృద్ధికి కృషి చేస్తా

**చరిత్రలోనే కనీవిని ఎరుగని అభివృద్ధి ....ఇంటింటికి కులాయితో మంచినీరు**

**మార్టూరులో చెత్త సేకరణకు రిక్షాలు ...పంచాయతీలో చెత్తబుట్టల పంపిణీ**

**వైసీపీ పాలనలో రాష్ట్రం విధ్వంసం రూ300 కోట్ల పనులు నిలిపిన వైసిపి ప్రభుత్వం**

**అసమర్థ పాలనతో అభివృద్ధిలో పదేళ్లు వెనక్కి**

**చంద్రన్న పాలనతో గాడిలోకి అభివృద్ధి**



పర్చూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 24:

మార్టూరు పంచాయతీ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని, సమస్యలు, చేయాల్సిన అభివృద్ధిపై స్పష్టమైన అవగాహన ఉందని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. గురువారం మార్టూరు గ్రామపంచాయతీ పరిధిలోని నూతన సులబ్ కాంప్లెక్స్ ను ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ పంచాయతీలో చెత్త సేకరణ రిక్షాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటికి చెత్తబుట్టలను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా పర్చూరు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపానన్నారు. కోట్లాది రూపాయల నిధులతో అన్ని రంగాలను అభివృద్ధి చేశానని పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వం పాలనలో రాష్ట్రం విధ్వంసానికి గురైందన్నారు. రాష్ట్రంలో కోట్లాది రూపాయల పనులను ఎక్కడికక్కడ నిలిపివేశారని, దీంతో అభివృద్ధి పూర్తిగా నిలిచిందన్నారు.రాష్ట్రం అభివృద్ధిలో 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయలతో చంద్రబాబు పనులను ప్రారంభిస్తే ఆ పనులు అన్నిటిని రద్దుచేసి అభివృద్ధికి ఆటంకం కలిగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మన పర్చూరు నియోజకవర్గంలో 300 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు నిలిపివేసిన ఘనత వైసిపి దేనన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం మళ్ళీ ప్రజాపాలనకు శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో నిలిచిన అభివృద్ధిని కొనసాగిం చేందుకు రాష్ట్ర పునర్నిర్మాణానికి సీఎం చంద్రబాబు కంకణం కట్టుకున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నారని వెల్లడించారు. నియోజకవర్గానికి ఇటీవల ముఖ్యమంత్రి వచ్చిన సందర్భంగా వరాల జల్లు కురిపించారని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలన్నీ త్వరలో అమలవుతాయని పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు శ్రమిస్తానని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి సమస్యపై పూర్తి అవగాహన స్పష్టత ఉందన్నారు. రాబోయే ఆ నాలుగేళ్లలో అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజా అవసరాలను అనుగుణంగా దశలవారీగా అభివృద్ధి పనులు అన్నిటిని పూర్తిచేసే బాధ్యత తనదేనన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దానని ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు. రాబోయే మూడేళ్లలో ప్రతి ఇంటికి కుళయి ద్వారా సురక్షిత నీరు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా మార్టూరు పట్టణంలో ప్రజలకు ఉపయోగపడేలా సులబ్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మార్టూరుకు చెందిన శ్రీరామ్ రామయ్య గోవిందమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీరామ్ శేషగిరిరావు మార్టూరులో వాటర్ ప్లాంట్ కు రూ 2 లక్షల విరాళంను ఏలూరి చేతుల మీదుగా అందజేశారు.

### విద్యార్థులకు అభినందనలు

మార్టూరు శ్రీహర్షిని ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులను ఎమ్మెల్యే ఏలూరి అభినందించారు ఇటీవల విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శాలువాతో సత్కరించి అభినందించారు. యాజమాన్యానికి ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించాలని యాజమాన్యానికి సూచించారు. 600 మార్కులకు గాను 592 మార్కులు సాధించిన జొన్నలగడ్డ భాను ప్రత్యూష ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేకంగా అభినందించారు. 590 మార్కులు సాధించిన రావుల నీరజ్, 588 మార్కులు సాధించిన కృష్ణ కార్తీక్ ను ఎమ్మెల్యే ఏలూరి అభినందించారు. విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. భవిష్యత్తు అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఉగ్రవాద దాడి నిరసిస్తూ బిజెపి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ




ఇందుకూరుపేట స్వర్ణ సాగరం ఏప్రిల్ 24

ఉగ్ర వాద దాడిలో ప్రాణాలు వదిలిన అమాయకుల ఆత్మ శాంతి కోసం మన జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ ఉగ్ర వాద దాడిలో ప్రాణాలు వదిలిన అమాయకుల ఆత్మ శాంతి కోసం మన ఇందుకూరుపేట మండలంలోని కోరుటూరు గ్రామం లో గురువారంక్యాండిల్స్ ర్యాలీ తో శ్రద్ధాంజలి ఘటిస్తూ బీజేపీ మండల అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూఇటువంటి సంఘటనలు

అందరూ సమైక్యంగా ఖండించాలని పిలుపు ఇచ్చారుఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యకార జిల్లా అధ్యక్షులు గాంధీ, స్థానిక నాయకులు రామలింగయ్య, మొగలయ్య, కిషోర్ మరియు వికాస్, శరత్, మహేష్, వెంకటశేషయ్య తదితరులు పాల్గొన్నారు.... మండలంలోని కోరుటూరు గ్రామం లో క్యాండిల్స్ ర్యాలీ తో శ్రద్ధాంజలి ఘటిస్తూ బీజేపీ మండల అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులురెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించారుఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యకార జిల్లా అధ్యక్షులుగాంధీ, స్థానిక నాయకులు రామలింగయ్య, మొగలయ్య, కిషోర్ మరియు వికాస్, శరత్, మహేష్, వెంకటశేషయ్య తదితరులు పాల్గొన్నారు....

## దాడులకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ



అమరాపురం మండలం స్వర్ణ సాగరం ఏప్రిల్ 24

అమరాపురం నందు విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో బసవన్న గుడి నుండి బస్టాండ్ వరకు జమ్మూ కాశ్మీర్ టెర్రరిస్ట్ అటాక్ లో మరియు వెస్ట్ బెంగాల్ లో హిందువులను లక్ష్యంగా చేస్తున్న దాడులకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు..ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ నాయకులు మాట్లాడుతూ నిన్న జమ్మూ కాశ్మీర్ పర్యాటక ప్రాంతమైన పెహల్ గావ్ లో జరిగిన టెర్రరిస్ట్ అటాక్ లో అతి దారుణంగా ఐడి కార్డులు చెక్ చేసి హిందువులని నిర్ధారించుకుని ప్రత్యేకంగా ఒక మతాన్ని టార్గెట్ చేసి క్రూరంగా కాల్చి 27 మంది అమాయకపు హిందువులను చంపడం మరియు ఇటీవల కాలంలో పశ్చిమ బెంగాల్ నందు హిందువులను లక్ష్యంగా చేసుకొని వారిపై దాడులు చేయడం,వారి ఇళ్లను తగలబెట్టడం సొంత దేశంలోనే హిందువులను నిరాశ్రయులు చేసి శరణార్థులుగా మార్చడం చాలా దురదృష్టకరం అని ఇలా చెప్పుకుంటూ పోతే హిందువులను టార్గెట్ చేస్తూ లౌకిక ముసుగులో ఉన్న జిహాదీయులు నుండి హిందువులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు ఇటువంటివి పునరావృతం కాకుండా ఉండాలంటే హిందువుల అందరూ తమ కులాన్ని గడపలోనే వదిలే గడప దాటితే మేమంతా ఒక్కటే అన్నా నినాదాన్ని బలంగా వినిపించాలని తెలియజేసార్. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ నాయకులు, కార్యకర్తలు,హిందూ యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.విశ్వ హిందూ పరిషత్ ప్రాంత సత్సంగ సహ ప్రముఖ్ గోసాయి హరిప్రసాద్, జిల్లా కార్యకర్త విజయ్, ప్రఖండ బజరంగ్దళ్ సంయోజక్ హరీశ్, ప్రఖండ సేవ ప్రముఖ్ శివన్న, హలుకురు చిత్తన్న, ఆర్ఎస్ఎస్ నాగభూషణ్, రాకేష్, మరియు ఇతర హిందూ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది..

## జమ్మూ కాశ్మీర్ ఉగ్రదాడిలో మృతులకు అశ్రునివాళి




బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఏప్రిల్ 24

బంగారుపాళ్యం మండల పరిధిలోని తుంబకుప్పం గ్రామపంచాయతీలో టిడిపి యువ నాయకుడు ఆర్.ఎన్.రవితేజ ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్ ఉగ్రమూకల దాడిలో అమరులైన వారికి ఆత్మశాంతి కలగాలని కాంక్షిస్తూ గురువారం సాయంత్రం 7 గంటలకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరమేధం సృష్టించిన ఉన్మాదులను తుదముట్టించేంతవరకు తుంబకుప్పం యువత భరతమాతకు అండగా ఉంటుం దని తెలిపారు. ఉగ్రముకల చేతిలో ప్రాణాలర్పించిన అమరులకు పార్టీలకతీతంగా చిన్న పెద్ద తేడా లేకుండా గ్రామస్తులంతా ఏకమై నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో తుంబకుప్పం యువత సాయికుమార్,గోపి, బాలు,లోకేష్, రెడ్డి,రవి, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు

## ఎస్సెస్సీ ఫలితాల్లో శ్రీచైతన్య టెక్నో మండల టాప్...

### పది ఫలితాల్లో మండల ఫస్ట్ శ్రీచైతన్య టెక్నో హవా....

### విద్యార్థులను అభినందించిన ఎమ్మిువో చంద్రశేఖర్...

వి.కోటస్వర్ణ సాగరం ఏప్రిల్ 23( ):




చిత్తూరు జిల్లా వి.కోట మండలం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన "పది" ఫలితాల్లో విజయవాడ వారి శ్రీచైతన్య టెక్నో స్కూలు విజయ దుందుభి మ్రోగించింది. పట్టణా నికి చెందిన కృష్ణ శెట్టి కుమార్తె డి.కె. లక్ష్య 589/600 మార్కులు సాధించి మండల మొదటి ర్యాంకు పొందిందని పాఠశాల ప్రిన్సిపాల్ భానుకిరణ్ రెడ్డి పేర్కొన్నారు.అదే విధంగా మండల మూడవ ర్యాంకు గౌతమి 586/600, 584/600 మార్కులతో హిందూజా మండల ఐదవ ర్యాంకు సాధించిందని, ధనుశ్రీ 582 మార్కులు సాధిం చిందని తెలిపారు. ఫలితాల అనంతరం పాఠశాల ఆవరణలో కేక్ కోసి, బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు.తెలుగు ,మ్యాథ్స్ ,సోషియల్ సబ్జెక్టులలో వంద మార్కులు 7 మంది విద్యార్థులు సాధించారని పాఠశాల ఆర్ ఐ చక్రధర్ తెలిపారు. ఎస్సెస్సీ పరీక్షల్లో ఘనవిజయం సాధించిన విద్యార్థులకు పాఠశాల ఏజీఎం సురేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక ఎమ్మివో చంద్రశేఖర్ టెక్నో విద్యార్థులను అభినందించారు.ఇంతటి గొప్ప మార్కుల సాధనకు కృషిచేసిన పాఠశాల ఉపాధ్యాయులను ఏజిఎం, ఆర్ఐ, ప్రిన్సిపల్ అభినందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మిట్టపల్లి మహాభారతంలో అంగరంగ వైభవంగా ద్రౌపతి కళ్యాణోత్సవం



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఏప్రిల్ 24

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని సంక్రాంతి పల్లి పంచాయతీ మిట్టపల్లి గ్రామం నందు శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజుల వారి దేవాలయం లో గత ఐదు రోజులుగా అంగరంగ వైభవంగా మహాభారతం జరుగుతున్నది.ఇందులో భాగంగా గుండ్ల కట్టమంచి,నల్ల సిద్ధనపల్లి, మహాసముద్రం,కొత్త గొల్లపల్లి, కుమ్మరపల్లి, మోర్ధానపల్లి గ్రామాల వారు కలసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించుచున్నారు.ఈ మహాభారతానికి హరికథ గాన కోకిల, నాట్య మయూరి నవరసాభినయ హరికథ కురాలు అయినా గీతాంజలి ప్రతిరోజు రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు హరికథ భక్తులకు ఇంపుగా చెప్పబడుచున్నది. ఇదే కార్యక్రమంలో భాగంగా ద్రౌపతి కళ్యాణోత్సవం గురువారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమైనది ఈ కళ్యాణోత్సవం చుట్టుపక్కల గ్రామాల్లోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ద్రౌపతి కళ్యాణాన్ని తిలకించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త జి. దేవానంద రెడ్డి, రామయ్య టిడిపి యువ నాయకుడు హరి, సంక్రాంతి పల్లి సర్పంచ్ రమేష్,సురేంద్ర నాయుడు, పెరుమాళ్, టి. మోహన్,భాస్కర్,చంద్రశేఖర్ రెడ్డి,కన్నయ్య యాదవ్,నాగరాజు మందడి, గ్రామస్తులు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## డిసిసి బ్యాంక్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఏప్రిల్ 24

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రం లోని డీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో చంద్రశేఖరపురం పిఎసిఎస్ ఏవో ఆఫీస్ నందు సొసైటీ పి ఐ సి ఎం బాబు, సీనియర్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు రైతులకు అవగాహన కార్యక్రమం గురువారం జరపడం జరిగినది. సొసైటీ నందు రైతులు రుణాలు ఎలా పొందాలి, వారికి సొసైటీ నుంచి ఎన్ని రకాల రుణాలు అందుబాటులో ఉన్నాయో, రుణాల కొరకు రైతులు ఎలాంటి హామీ పత్రాలు సొసైటీ వారికి సమర్పించాలి అనే విషయంపై బంగారుపాళ్యం డిసిసి బ్రాంచ్ మేనేజర్ రాజు శ్రీవాత్సవ వివరించారు.ఏ డి ఏ ఉమా, ఏవో చిట్టి బాబు, చంద్రశేఖం పురం పిఎసిఎస్ పి ఐ సి ఎం. బాబు, బంగారుపాలెం డిసిసి బ్రాంచ్ మేనేజర్ రాజు శ్రీవత్సవ, సూపర్వైజర్ రాజశేఖర్, సీఈఓ కే. రామ్మూర్తి, సింగల్ విండో మాజీ అధ్యక్షుడు ఎం. నాగరాజు నాయుడు, శెట్టేరి పంచాయతీ సర్పంచ్ అనిల్ కుమార్, రైతు భరోసా కేంద్రాల సిబ్బంది, రెవెన్యూ డిపార్ట్మెంట్, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

## జమ్ము కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రవాదుల దాడిని ఖండించాలి - శివమూర్తి



### పట్టణంలో జర్నలిస్టులు భారీ ర్యాలీ

రేణిగుంట స్వర్ణ సాగరం ఏప్రిల్ 24

జమ్ము కాశ్మీర్లోని పహల్గామ్‌లో అమాయక టూరిస్టులపై జరిగిన ఉగ్రవాదుల దాడుల నశించాలని దేశంలో తీవ్రవాదం లేకుండా చేయా లని సీనియర్ పాత్రికేయులు శివమూర్తి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం పట్టణంలోని కస్తూరి గాంధీ విగ్రహం వద్ద రేణిగుంట జర్నలిస్టులు కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ శివమూర్తి మాట్లాడుతూ ఉగ్రవాద దాడులు నశించాలని కోరారు. పహల్గంలో అమాయకులైనా టూరిస్టులపై జరిగిన దాడిని ఖండించారు. ఉగ్రవాదులు దాడుల్లో పిరికిపంద చర్య అని మండి పడ్డారు. ఇది హేయమైన చర్యనీ తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. విహారయాత్రకు వచ్చిన వారిపై తుపాకులతో దాడి చేసి 27 మంది పర్యాటకులు మృతి చందారని అన్నారు. ఈ దాడి పట్ల తీవ్ర బాధను వ్యక్తం చేశారు. పెదాడులో గాయపడినవారు త్వరగా కోలుకోవాలని మృతి చెందిన వారికి నివాళులు అర్పించారు. పహల్గామ్‌లో జరిగిన ఈ దాడి తీవ్రంగా కలిచి వేసిందన్నారు. సైనిక దుస్తుల్లో వచ్చిన ఏడుగురు ఉగ్రవాదులు పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరుపరారని ఈ చర్యను దుర్మార్గమైన ఘటనని అన్నారు. ఆత్మీయులను కోల్పోయిన వారికి రేణిగుంట జర్నలిస్టుల తరఫున సానుభూతి తెలుపుతున్నామన్నారు. అనంతరం కస్తూరిబాయ్ గాంధీ విగ్రహం నుండి పటం లోని పురవీధుల గుండా జర్నలిస్టులో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. భారత్ మాతాకీ జై, వందేమాతరం ఉగ్రవాదం నశించాలంటూ నినాదాలతో పట్టణంలో జర్నలిస్టుల హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల ఉమేష్, చిన్నారావు, మణి, భాగ్యరాజ్, మధు, కృష్ణమూర్తి, సత్య రాజ్, మురళి యాదవ్, శివ, జలీల్, కృష్ణంరాజు, రమేష్, రాజశేఖర్, అప్సర్, మురళి, గణేష్, నాగూర్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.


## నేడే కనిగిరి అమరావతి గ్రౌండ్లో ప్రజా దర్బార్

### ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 24

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని కనిగిరిపట్నం స్థానిక అమరావతి గ్రౌండ్ నందు శుక్రవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు టిడిపి క్యాంప్ కార్యాలయం ప్రతినిధులు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి పాల్గొంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రజల సమస్యలను నేరుగా ఎమ్మెల్యేకి విన్నవించుకోవచ్చని అన్నారు.

# ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం



ఐరాల ఏప్రిల్ 24 స్వర్ణ సాగరం

ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం. ఐరాల గురువారం ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి పూజ కార్యక్రమం నిర్వహించిన ఐరాల మండలం, ఎంపీపీ సి. మోహన్, జడ్పిటిసి వి. సుచిత్ర ఎంపీడీవో ధనలక్ష్మి, మండలంలోని ఎంపిటీసీలు సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు, అనంతరం సర్వసభ సమావేశం నిర్వహించి అభివృద్ధి పలు విషయాలపై చర్చించుకున్నారు,

## ఆగస్టి పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు నూటికి నూరు పర్సెంట్ పాస్ కావడంతో 100 కేజీల కేకును కట్ చేసి సెలబ్రేషన్ నిర్వహణ




స్వర్ణసాగరం బైరెడ్డిపల్లి ఏప్రిల్ 24:-

చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి చెక్పోస్ట్ కూడలిలో. కేక్ కట్ చేసి బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు.. ఆగస్తి స్కూల్ బృందం మరియు కరస్పాండెంట్..మొగసాల శోభ అగిస్తే పబ్లిక్ స్కూల్..చైర్మన్. మొగసాల రెడ్డప్ప ఆధ్వర్యంలో పదో తరగతి పరీక్షల్లో పాఠశాల 100% విద్యార్థులు పాస్ కావడంతో గురువారం మండల కేంద్రంలోని 4 రోడ్ల కుండలి లో 100 కేజీల కేకులు కట్ మొదటి స్థానం రెండో స్థానం మూడో స్థానం సేవాసం చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు అనంతరం పాఠశాల బృందం వారు మాట్లాడుతూ ఉన్నత స్థాయికి ఎదగాలంటే విద్యాభ్యాసంలో మొట్టమొదటి స్థానం 10వ తరగతి దానిలో ఉత్తీర్ణత సాధిస్తేనే ఉన్నత స్థాయికి ఎదిగే దానికి అవకాశం ఉంటుందని అందువల్లనే విద్యార్థిని విద్యార్థులను తీర్చిదిద్దే ప్రయత్నం మన పాఠశాలలో ఎక్కువగా ఉంటుందని వారు తెలిపారు ముఖ్యంగా మన పాఠశాలలో విద్యార్థిని విద్యార్థుల చేర్పించడం తదితరులకు కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కరస్పాండెంట్..మొగసాల శోభ అగిస్తే పబ్లిక్ స్కూల్..చైర్మన్. మొగసాల రెడ్డప్ప పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాఠశాల బృందం పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో అన్ని సదుపాయాలు కల్పిస్తాం



ఎమ్మెల్యే ఉగ్ర నరసింహా రెడ్డి

కనిగిరి స్వర్ణసాగరం ఏప్రిల్ 24

కనిగిరి మోడల్ స్కూల్ కు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. గురువారం కనిగిరి మోడల్ స్కూల్లో ఇంటర్మీడియట్ తరగతి పరీక్ష ఫలితాలు అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థులకు అభినందించ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ కనిగిరి మోడల్ స్కూల్ కు సిసి రోడ్డు తాగేందుకు అన్నిటి సౌకర్యం సన్న బియ్యంతో హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు స్కూలుకు మంచి పేరు తీసుకురావాలని ఆయన తెలిపారు.

## మైనర్ డ్రైవింగ్ చేస్తున్న 35 వెహికల్స్ సీజ్

డి.ఎస్.పి సాయి ఈశ్వర్ యశ్వంత్,

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 24



మైనర్స్ ని యాక్సిడెంట్ నుంచి కాపాడ్డమే కాకుండా మైనర్స్ వల్ల యాక్సిడెంట్స్ జరగకుండా ఉండాలనే ఉద్దేశంతో కనిగిరి సబ్ డివిజన్ పరిధి లో గురువారం మైనర్ డ్రైవింగ్ మీద స్పెషల్ డ్రైవ్ చేయడం జరిగింది. ఇందులో భాగంగా 35 బైక్స్ పోలీసు లు సీజ్ చేసారు. ఇప్పుడు సీజ్ చేసిన బైక్స్ డేటా స్టేషన్ లో సేవ్ చేసి మళ్లీ ఇవే బైక్స్ మైనర్ డ్రైవింగ్ లో దొరికితే ఈ సారి తల్లి తండ్రుల మీద కూడా చట్ట పరమైన కేసు లు నమోదు చేస్తామని డీఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి సీఐ ఖాజావలి ఎస్ఐ మాధవరావు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టీ అమలు చేస్తూ ఆదర్శంగా నిలిచింది.

స్వర్ణ సాగరం డోర్నకల్ ఏప్రిల్ 24

రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వ అనేక కార్యక్రమాలు చేపట్టింది, భూ సమస్యల పరిష్కారానికి "భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం - 2025",సామాన్య ప్రజలకు అందుబాటులో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంఅర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరుప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి - చట్టం 25, అవగాహన సదస్సు గురువారం డోర్నకర్ మండల కేంద్రం, గోళ్ళచర్ల విజయ గార్డెన్ లో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) కె.వీరబ్రహ్మంచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి రైతులకు భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం అంశాలపై అవహన కల్పించారు, ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మాట్లాడుతూ

రైతు సంక్షేమం కోసం రైతు భరోసా, రుణా మాఫీ, భూ భారతీ చట్టం, మహిళాలకు ఉచిత బస్సు ప్రయాణం, యువతకు స్వయం ఉపాధి ఆర్థిక అభివృద్ధి కోసం రాజీవ్ యువ వికాసం పథకం, అమలు, అర్హులైన ప్రతి పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు, సన్న బియ్యం పథకం, బోనస్ పథకం, దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు, నూతన ఆర్ఓఆర్ చట్టం ద్వారా పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని,రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని స్పష్టం చేశారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని గుర్తు చేశారు.అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు.గ్రామాలలో సర్వే చేసి, హద్దులు, నక్ష సిద్ధం చేయాలని సూచించారు, రైతులు, ప్రజలు చెరువు పూడిక తీతలు, చేపట్టి చెరువుల అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవలన్నారు, గ్రామాలలో మొక్కలు నాటాలన్నారు, రైతులు ఆధునిక పంటల పై మొగ్గు చూపాలన్నారు, ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలు చేర్చాలని సూచించారు,



జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ

భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం ప్రకారం దరఖాస్తు చేసుకున్న వారికి న్యాయమైన సేవలు, అందుతాయని, ఈ చట్టం ముఖ్యంగా విప్లవంతత్వం మైంది.గత ధరణిలో రెవిన్యూ అధికారులకు ఎలాంటి అధికారాలు లేవని అన్నారు,

ప్రస్తుతం చట్టంలో అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందని, తద్వారా రైతులకు సులభతరమైన న్యాయమైన విస్తృత స్థాయిలో సహాయం అందుతుందన్నారు, క్షేత్రస్థాయిలో భూ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం వెసులుబాటుకల్పించింది.అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, మాట్లాడుతూ నూతన చట్టంపై రైతులకు సవివరంగా తెలియజేశారు, ఈ రెవెన్యూ సదస్సులో

జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, ఏడి సర్వే ల్యాండ్ ఏ.నరసింహమూర్తి, స్థానిక తహసిల్దార్ కృష్ణవేణి, ఎంపిడిఓ శ్రీనివాస్ ,సంబంధిత అధికారులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల దాడి పిరికిపందల చర్య







## దాడిని తీవ్రంగా నిరసన, కొవ్వొత్తుల ర్యాలీ.

వరదయ్యపాలెం, స్వర్ణ సాగరం ఏప్రిల్ 24

స్థానిక బస్టాండ్ జంక్షన్ వద్ద నుండి వెంకటేశ్వరస్వామి గుడి వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. దారి పొడవునా భారతమాత వర్ధిల్లాలి, ఉగ్రవాదం నశించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగ కూటమి నాయకులు మాట్లాడుతూ దుర్మార్గమైన ఉగ్రవాద దాడులతో దేశ సమగ్రతను ఎవరూ భగ్నం చేయలేరన్నారు. సంఘటన గురించి తెలుసుకున్న వారందరు దిగ్భ్రాంతికి గురయ్యారన్నారు. అమాయకుల ప్రాణాలను బలిగొన్న అరాచక వాదులను పట్టుకుని కేంద్ర ప్రభుత్వం వెంటనే శిక్షించాలన్నారు. తమ ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు వరదయ్యపాలెం మండలం తరపున సంతాపాన్ని తెలియజేశారు.మన సైనిక బలగాలు దేశ రక్షణలో నిత్యం అపార త్యాగాలు చేస్తుంటే, దేశ గౌరవాన్ని దెబ్బతీసేందుకే ఉగ్రవాదులు ఇటువంటి దుశ్చర్య లకు పాల్పడ్డారని మండిపడ్డారు.ఉగ్రవాదాన్ని తరిమి కొట్టేందుకు కుల మతాలకతీతంగా దేశమంతా ఒక్కటై ముందుకు సాగుతూ, జాతీయ భావాన్ని తెలియజేయా లన్నారు. ఉగ్రవాదులను ఏరివేసేందుకు మరింత కఠినమైన చట్టాలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో వరదయ్యపాలెం మండలంకు చెందిన నాయకులు, దేశభక్తులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో తడ శ్రీనివా సులు,సురేశ్ రెడ్డి,ఢిల్లీ ప్రకాష్,నరసరాజు,బొందు భారతి, మునిభూషణమ్మ, చిన్నిరాజ్, సిద్దులయ్య,భాస్కర్ రెడ్డి,శ్రీని వాసులు నాయుడు, రవి రెడ్డి,గుత్తి త్యాగరాజు,రెడ్డి శేఖర్,వెట్టి సాగర్, చెంగయ్య, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మస్కరుల దాడికి నిరసనగా ఉమ్మడి పార్టీ నేతలు క్యాండిల్ ర్యాలీ




### క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలి

పూతలపట్టు స్వర్ణ సాగరం ఏప్రిల్ 24

జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గాం వద్ద అమాయక పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి పిరికి పంద చర్యగా ఉమ్మడి పార్టీ నేతలు తెలిపారు. గురువారం పూతలపట్టు మండల కేంద్రం లో బజార్ వీధిలో క్యాండిల్ పట్టుకుని ఉమ్మడి పార్టీ నేతలు కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. శ్రద్ధాంజలి తెలిపారు ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు ప్రసాద్ జిల్లా మోక్ష ఉపాధ్యక్షులు స్వర్ణ కుమార్ శంకర్ నాయుడు మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్లో మళ్లీ అలజడైన సృష్టించి తద్వారా దేశ సమైక్యతను దెబ్బతీయాలని ఉద్దేశంతోనే తీవ్రవాదులు ఈ పాపానికి ఒడిగట్టారని తెలిపారు. ముస్కరుల దాడికి ప్రభుత్వం దీటుగా సమాధానం చెప్పాలని తెలిపారు. రాజకీయాలకు కులాలకు మతాలకు అతీతంగా దాడులను ఖండిస్తూ అందరూ సమిష్టిగా పోరాడవలసిన సమయం ఆసన్నమైందని తెలిపారు. బాధిత కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు ఈ సందర్భంగా మృతి చెందిన కుటుంబాలకు పార్టీ నేతలు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు అలాగే గాయపడ్డ బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సోమశేఖర్ చౌదరి బాలకృష్ణ లావణ్య జయప్రకాష్ సురేంద్ర తదితరులు ఉమ్మడి పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు

## వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 24





వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డిని తాడేపల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో గురువారం కనిగిరి వైయస్ఆర్ సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గా నికి సంబంధించిన పలు విషయాలు చర్చించారు.ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వర్యులు జగన్ మోహన్ రెడ్డి కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ని వెన్నుతట్టి ప్రోత్సహించి పార్టీ కార్యక్రమాలు బాగా చేస్తున్నావు ఇలానే ఉత్సాహంగా ముందుకు సాగుతూ కార్యకర్తలకు, నాయకులకు ఇలాగే అండగా నిలబడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్ని విధాలుగా నీకు అండగా నేను ఉన్నానని భరోసా ఇచ్చినట్లుతెలిపారు.

# ప్రమాద గంటికలను మోగిస్తున్న హెూలిక్రాస్ సర్కిల్ జంక్షన్

**ప్రమాద గంటికలు మోగిస్తున్న జంక్షన్ లో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపడుతున్నప్పటికీ వాహనదారులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది**











స్వర్ణ సాగరం,సూళ్లూరుపేట ఏప్రిల్ 24 :

నిత్యం రోజు ఏదో ఒక సంఘటనతో సూళ్లూరుపేట పట్టణంలోని ప్రధాన ప్రవేశ మార్గంలో పరిశ్రమలకు వెళ్లే ఉద్యోగులతో అనునిత్యం రద్దీగా పరుగులు పెడుతున్న పరిశ్రమలకు వెళ్లే ఉద్యోగుల వాహనాలతో కిటకిటలాడుతున్న హెూలీక్రాస్ సర్కిల్ వద్ద పలుమార్లు కథనాలు ప్రచురితమైన రహదారి, అటు భద్రతశాఖ అధికారుల నిర్లక్ష్యంతో వాహనదారులు, పాదచారులు మృత్యువాతపడుతున్నారు. వినూత్న రీతిలో ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నామని ప్రచారాలు చేస్తూ ఒకటి రెండు రోజులతో సరిపెట్టుకుంటున్నారు ప్రమాదాలు జరిగినప్పుడు హుటా హుటిన స్పందించి హడావుడి చేసే అధికారులు చేతులు దులుపు కుంటున్నారు. నామమాత్రపు ప్రమాద నియంత్రణ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నాం ం. ప్రమాదాలకు కేరాఫ్ అడ్రస్ గా మారుతూ హెూలీ క్రాస్ సర్కిల్ వద్ద ప్రమాద ఘంటికలు మోగుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని పట్టణవాసులు వాపోతున్నారు. పలుమార్లు ఉన్నత స్థాయి అధికారులు సూచనలు జారీ చేసినప్పటికీ సూళ్లూరుపేట పట్టణంలోకి ప్రవేశ మార్గమైన హెూలీ క్రాస్ జంక్షన్ వద్ద అనేక ప్రమాదాలకు గురై అనేకమంది మృత్యువాత పడుతున్నారు. గురువారం నాడు ఎప్పటిలాగే అపాచీ పరిశ్రమలో విధులకు మోదుగులపాలెం గ్రామం నుండి బయలుదేరిన సురేంద్ర ప్రమాదవశాత్తు సర్కిల్ వద్ద వెనుక నుండి వస్తున్న లారీ ఢీకొనడంతో ముందున్న ప్రైవేట్ పరిశ్రమకు చెందిన బస్సును వెనుక నుండి ఢీకొని మృతి చెందాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన చోటునుండి కూతవేటు దూరంలోనే వెనువెంటనే మరో ప్రమాదం చోటు చేసుకుంది. రోడ్డు పక్కన నిలుచునివున్న వేలూరు జ్ఞానమ్మను రాంగ్ రూట్లో బైక్ పై ప్రయాణిస్తున్న సాయి నగర్ కు చెందిన రసూల్ ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలు కావడంతో సూళ్లూరుపేట ప్రజా వైద్యశాలకు తరలించారు. రసూల్ పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కొరకు తిరుపతికి తరలించినట్టు వెల్లడించిన వైద్యాధికా రులు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడు తున్నారు. పట్టణంలోని ట్రాఫిక్ ఎంత అస్తవ్యస్తంగా మారిందో ఈ ప్రమాదాలే నిదర్శనంటూ స్థానికులు మండి పడుతున్నారు. ఇలా రోజు దృష్టికి రాణి ప్రమాదాలకు గురై మృత్యువాత పడే ఎందరో వాహనాదారులకు అవగాహన లోపమా లేక ట్రాఫిక్ సమస్యలపై దృష్టి సారిస్తామన్న అధికారుల నిర్లక్ష్యమా లేక రహదారి భద్రత అధికారుల నిర్లక్ష్యమా అని ప్రజలు మండిపడుతున్నారు. ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాల్సిన అధికారులు ఎప్పటిలాగా ప్రమాదాలు జరిగినప్పుడు ఘటన స్థలానికి చేరుకుని కేసులు నమోదు చేసి చేతులు దులిపేసుకుంటూనారు. ప్రమాదాల నివారణ కు కఠిన చర్యలు చేపడతామని ప్రజలకు హెద్దేవ చేసి రహదారి భద్రత అధికారుల పాత్ర ఏమీ లేనట్టు ప్రమాదాలతొ రహదారి భద్రత అధికారులపై చర్యలు చేపట్టడంలో విఫలం చెందుతున్నారని పలువురు విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ఇకనైనా పట్టణ ఉన్నత స్థాయి అధికారులు పాలకులు స్పందించి ప్రమాదాల నివారణ కొరకు చర్యలు చేపట్టే దిశగా అడుగులు వేయాలని వాహనాదారులు కోరుకుంటున్నారు.

# దొరవారిసత్రం, తడలో మండలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ...

**రైతుల రెవెన్యూసమస్యల గురించి ఆరా తీసిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్...**

**దొరవారి సత్రం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్....**

స్వర్ణ సాగరం న్యూస్ , దొరవారి సత్రం మండలం, ఏప్రిల్ 24.



తిరుపతి జిల్లా సూళ్లూరుపేట డివిజన్ పరిధిలోని దొరవారిసత్రం,తడ మండలాలను తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు.

డివిజన్ లోని సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ లను, ఎస్సీ, బీసీ వెల్ఫేర్ హాస్టల్లో తనిఖీ చేశారు.మండలాల్లో ఉన్న రెవెన్యూ సమస్యల మీద కూడా ఆరా తీశారు. తిరుపతి జిల్లాకు అన్ని సంక్షేమాలకు ప్రభుత్వం ద్వారా 6 కోట్ల రూపాయలు మంజూరు చేసామని, ఇంకా మైనర్ మేజర్ రిపేర్లకు, త్రాగునీటికి, మరుగుదొడ్లకు ఇప్పటివరకు ఆయన ఖర్చు కాకుండా ఇంకా ఎంత అమౌంట్ కావాలో కలెక్టర్ కార్యాలయానికి నివేదిక పంపాలని అధికారులకు తెలియజేశారు. సంక్షేమ హాస్టల్లో లైట్స్, ఫ్యాన్లు, ఏర్పాటు చేసుకోవాలని పిల్లలకు కావాల్సినన్ని మరుగుదొడ్లు ఏర్పరుచుకోవాలని తెలిపారు. ఆయా మండలాల్లో ఉన్న రెవెన్యూ సమస్యలపై తాసిల్దార్లు ప్రత్యేక చొరవ చూపించి సమస్యలు పరిష్కరించాలని తెలిపారు.

# రాజుల కండ్రిగ ప్రాథమిక పాఠశాల నందు వార్షికోత్సవ సంబరాలు:-




ఏర్పేడు స్వర్ణ సాగరం:-

ఏర్పేడు మండలం,మడిబాక గ్రామపంచాయతీ రాజుల కండ్రిగ గ్రామ ప్రాథమిక పాఠశాల నందు బుధవారం స్కూల్ వార్షికోత్సవం సర్పంచ్ కడివెల్ల చంగల్ రాజు ఆధ్వర్యంలో వేడుకలు సంబరంగా సాగాయి. పాఠశాల ఆవరణలోనిర్వహించిన వార్షికోత్సవ వేడుకలనుపిల్లలతో రత్నకుమార్ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరంఆయన విద్యార్థులను ద్దేశించి విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని అత్యున్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. హెడ్మాస్టర్ మాట్లాడుతూ క్రమశిక్షణతో రాణించి పాఠశాల పేరు ప్రఖ్యాతులను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింప చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా సుభాషిణి మేడమ్ మాట్లాడుతూ క్రీడలు,విద్య,ఇతర రంగాల్లో రాణిస్తేనే గుర్తింపు లభిస్తుందన్నారు. సర్పంచ్ కడివెల్ల చంగల్ రాజు మాట్లాడుతూ పాఠశాలలో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకున్న పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. రత్నకుమార్ మన రాజుల కండ్రిగ స్కూల్ కి రావడం స్కూల్ ను అభివృద్ధి పరచడంలో పిల్లలను చేర్పించడంలో తన కృషి అభినందనీయమన్నారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, సాహస క్రీడలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నకిలీ డాక్టర్లను నిర్మూలించి నాణ్యమైన వైద్యం అందేలా కృషి చేయాలి

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఏప్రిల్ / 24




సూర్యాపేట జిల్లాలో యదేచ్ఛగా ఎలాంటి పర్మిషన్లు లేకుండా ధనార్జనే ధ్యేయంగా 100 శాతం గ్యారెంటీ వైద్యం అంటూ నకిలీ డాక్టర్లు వైద్యం చేస్తుంటే జిల్లా స్థాయి అధికారి ప్రతి మండలంలో మండల వైద్యాధికారి చేత విచారణ జరిపించి నకిలీ వైద్యులను నియంత్రించేలా చర్యలు తీసుకోవచ్చు. కానీ సూర్యపేట జిల్లాలో నకిలీ వైద్యులు పక్కన పెట్టు ప్రధమ చికిత్సల పేరుతో నర్సింగ్ హెూమ్ లో పెట్టి స్వయంగా ఆర్ఎంపీలు,పీఎంపీలు సెలన్ బాటిల్స్ పెట్టి మరియు వైద్యం చేస్తుంటే చర్యలు తీసుకున్న దాఖలాలే లేవు వారి వైద్యానికి నిండు ప్రాణాలు బలైపోయిన వారిపై కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్తులో మళ్లీ ఎలాంటి క్లినిక్లు పెట్టకుండా చూసిన చరిత్ర సూర్యపేట జిల్లాలోనే లేదు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ బృందం ఆకస్మికంగా తనిఖీ చేయడంతో అర్హత లేకుండానే 15 ఏళ్లుగా రేడియాలజిస్టుగా చలామణి అవుతున్న వారికి సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేయకుండానే స్కానింగ్ సెంటర్ల పర్మిషన్లను స్వయంగా డీఎంహెచ్ ఓ రెన్యువల్ చేయడం చర్చనీయాంశమైందిఫోర్జరీల సంతకాలతో మరో డాక్టర్ బాగోతం కూడా బయటపడ్డట్టు సమాచారం. ఈ విధంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో ముఖ్యంగా నియోజకవర్గ కేంద్రాలలో అధిక సంఖ్యలో నకిలీ డాక్టర్లు వైద్యం చేస్తూ పేషంట్ల ప్రాణాలతో చెలగాటం ఆడటం తో పాటు వారిని ఉన్న కాడికి దోచుకోవడం పరిపాటిగా మారింది. మేనేజ్మెంట్ వ్యవస్థ పేరుతో డాక్టర్లను పిలిపించి క్లినిక్ లో పెట్టి అట్టి డాక్టర్లు ఉన్నా లేకున్నా స్వయంగా మేనేజ్మెంట్ వారే వైద్యం అందిస్తూ కనీసం బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎమ్ , ఏఎన్ఎం లాంటి కోర్సులను కూడా పూర్తి చేయని వారిని హాస్పటల్లో నియమించుకొని డాక్టర్ కంటే ముందే వీరే వైద్యం అందించి వైద్యం చేస్తున్న ఘటనలు చాలా జరుగుతున్నాయి. ఇప్పటికైనా తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సూర్యాపేట జిల్లాలోని అన్ని మండలాలలో సమగ్ర విచారణ జరిపి నకిలీ డాక్టర్లను నిర్మూలించి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా కృషి చేయాలని ప్రజల కోరుతున్నారు.

# మహా కుంభాభిషేకం కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకరించాలి





**రాష్ట్ర వన్నెకుల క్షత్రియ డైరెక్టర్ తేజోవతి**

ఏర్పేడు స్వర్ణ సాగరం:-

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం మర్రి మంద గ్రామంలో గురువారం సాయంత్రం నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీ హరి గ్రీవ స్వామి దేవస్థానం విగ్రహ ప్రతిష్టాపన, మహా కుంభాభిషేక మహెూత్సవ ఆహ్వాన కరపత్రాలను గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి వన్యకుల క్షత్రియ స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ జి పాలెం తేజోవతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గిరి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మహాసంకల్పంతో ఎంతో అరుదైన ఆలయాన్ని నిర్మించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. వన్నె కుల క్షత్రియ స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ తేజో వతి మాట్లాడుతూ తిరుపతి జిల్లాలోనే ఎంతో అరుదైన అద్భుతమైన శ్రీలక్ష్మి హరిగ్రీవ దేవస్థానంలో గ్రామ దేవత అయిన బంగారమ్మ, శ్రీ వాంఛ కల్ప లత గణపతి, శ్రీ వైద్యనాథ సుబ్రహ్మణ్యస్వామి విగ్రహాలను ప్రతిష్టించడం మహా కుంభాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించడాన్ని ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈనెల 26వ తేదీ నుండి 30వ తేదీ వరకు జరిగే మహాకుంభాభిషేక మహెూత్సవాన్ని విజయవంతం చేసి స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు కలతూర్ గోపాల్ రెడ్డి, చిన్నా మునిరెడ్డి, ఏకాంబర రెడ్డి, బలరామిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సుబ్బారెడ్డి, కేశవులు , మురళీకృష్ణ రెడ్డి, ఉమాపతి రెడ్డి, ప్రసాద్ రెడ్డి, శిల్పారెడ్డి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పహల్గామ్ ఉగ్రదాడిపై నిరసన





స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి

పహల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ పట్టణంలో పలు చోట్ల గురువారం నిరసనలు వ్యక్తమయ్యాయి. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, కుమార్, వెంకటేష్, షరీఫ్, అన్వర్ బాషా కొవ్వొత్తులతో నిరసన తెలియజేశారు. ఎన్టీఆర్ భవన్ వద్ద టిడిపి సీనియర్ నేత రంగినేడి చెంచయ్య నాయుడు ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. టిడిపి బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఉమేష్ రావు ఆధ్వర్యంలో ఉగ్ర దాడిలో అమరులైన వారికి నివాళి అర్పించారు.

# వెలిగండ్ల ప్రాజెక్ట్ సిడిపిఓగా దేవ కృపావరం బాధ్యతలు స్వీకరణ

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 24



వెలిగండ్ల ప్రాజెక్ట్ సిడిపిఓ గా దేవ కృపావరం కనిగిరి సిడిపిఓ సరోజిని సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. ప్రకాశం జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. ఏనా సుజన్ ఆదేశాల మేరకు బాధ్యతలు స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో 6 మండలాల అంగన్వాడి సూపర్వైజర్లు, గోళ్ల .పద్మజ, పార్వతి, సుమతి, జరీనా, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మేదరమెట్ల శంకర్ నాయుడు పార్వతమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలోతిరుమలయ్య గారి పల్లెలో మృతి చెందిన బి.లక్ష్మమ్మ కుటుంబ సభ్యులకు పదివేలు ఆర్థిక సహాయం అందజేత



ఐరాల ఏప్రిల్ 24 స్వర్ణ సాగరం

తిరుమలయ్య గారి పల్లె హరిజనవాడలో మృతి చెందిన బి. లక్ష్మమ్మ కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు తిరుమలయ్య గారి పల్లె హరిజనవాడలో ఎవరైనా చనిపోతే మేదరమెట్ల శంకర్ నాయుడు పార్వతమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ మేదరమెట్ల మోహన్ నాయుడు గారు పదివేల రూపాయలు మట్టి ఖర్చులకు గాను అందించేవారు గత సంవత్సరం రోజులుగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు అదేవిధంగా ట్రస్ట్ తరపున అనేక సేవా కార్యక్రమం చేపడుతున్నారు వారికి మా గ్రామం తరపున ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నాము ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి బి వినాయక పంచాయితీ తెదేపా లీడర్ రాజశేఖర్ నాయుడు తెలుగుదేశం పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కే దేవరాజులు గ్రామ పెద్దలు గంగరాజులికె. రఘు బి. అనందయ్యబి. భాస్కరయ్య ఎం. జయపాల్ బి.చిరంజీవిబి.గణపతి బి. బాబుకె. అమరనాద్ బి. చంద్ర మరియు బి. లక్ష్మిమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# హత్య కేసులో ముగ్గురికి యావజ్జీవం

స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి

ఏర్పేడు మండలం మునలిపేడు గ్రామంలో ఎనిమిదేళ్ల కిందట జరిగిన ఓ మహిళ హత్య కేసులో శ్రీకాళహస్తి 12వ జిల్లా అదనపు కోర్టు గురువారం సంచలన తీర్పును వెలువరించింది. హత్యలో పాలుపంచుకున్న ముగ్గురికి జీవిత ఖైదు, రూ.15 వేలు జరిమానా విధిస్తూ జిల్లా జడ్జి ఎం.శ్రీనివాసులు తీర్పు చెప్పారు. వివరాల్లోకి పోతే ఏర్పేడు మండలం మునలిపేడుకు చెందిన మఠం రానెమ్మ కుమారుడు బాలసుబ్రమణ్యం కు అదే మండలం చెల్లూరు గ్రామానికి చెందిన సుబ్బమ్మతో వివాహమైంది. వీరికి ఒక కుమారుడు. అయితే కుటుంబ కలహాల కారణంగా సుబ్బమ్మ భర్తతో విడిపోయి పుట్టినిల్లు అయిన చెల్లూరులో కుమారుడితో కలిసి జీవనం సాగిస్తోంది. ఈ నేపథ్యంలో తండ్రి బాలసుబ్రమణ్యం అనారోగ్యంతో చనిపోగా, ఆయన అంత్యక్రియలకు హాజరైన తన తల్లి సుబ్బమ్మపై ఆడబిడ్డ గుంటి కోళ్ల సుజాత(A1), ఆమె భర్త గుంటి కోళ్ల వెంకటేష్(A2), అత్త మఠం రానెమ్మ(A3)లు 2017 మే 11న సూరి కత్తితో పొడిచి హత్య చేశారని సుబ్బమ్మ కుమారుడు జగ్గయ్య ఏర్పేడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటి సీఐలు మురళీధర్, సాదిక్ అలీ, ఎస్సై వెంకటరమణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఎనిమిదేళ్ల తర్వాత నేరం నిరూపణ కావడంతో జిల్లా జడ్జి శ్రీనివాస్ నిందితులుగా ఉన్న గుంటి కోళ్ల సుజాత(%ూ%1), ఆమె భర్త గుంటి కోళ్ల వెంకటేష్(%ూ%2), అత్త మఠం రానెమ్మ (%ూ%3)లను దోషులుగా నిర్ధారిస్తూ యావజ్జీవ కారాగర శిక్షను, ఒక్కొక్కరికి రూ. 15 వేలు జరిమానాను విధిస్తూ తీర్పును వెలువరించారు.

స్వర్ణసాగరం



### పాకిస్తాన్ దేశాన్ని వెంటనే
# ఉగ్రవాద దేశంగా ప్రకటించాలి
## కోలా ఆనంద్

శ్రీకాళహస్తి పట్టణంలో నాలుగు మాడా వీధుల్లో కొవ్వొత్తులతో నిరసన

స్వర్ణసాగరం - శ్రీకాళహస్తి



జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం వద్ద అమాయకులైన పర్యాటకులపై విచక్షణారహితంగా పాకిస్తాన్ ఉగ్ర మూకలు జరిపిన కాల్పులను బీజేపీ నేత కోలా ఆనంద్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం ప్రాంతంలో తీవ్రవాదులు కాల్పుల్లో అమాయకులైన పర్యాటకులు 26 మంది ప్రాణాలు కోల్పోయారని పలువురు తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నారు. ఈ మారణకాండలో ప్రాణాలు కోల్పోయిన వారికి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం, బీజేపీ నాయకులు, భజరంగదళ్, విశ్వహిందూ పరిషత్, వివిధ కులాల సంఘాల పెద్దలు, పట్టణ ప్రముఖులతో కలసి రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ నేతృత్వంలో పహల్గాం ప్రాంతంలో ఉగ్ర మూకలు దాడుల్లో మరణించిన వారికీ ఘనంగా నివాళులు అర్పించారు. మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధిని, సమైక్యతను దెబ్బతీసే ఉగ్రవాద చర్యలను ఎట్టి పరిస్థితుల్లో సహించరాదని కోలా ఆనంద్ అన్నారు. పహల్గాం ప్రాంతంలో పర్యాటకులను లక్ష్యంగా ఉగ్రవాదులు పైచాచికంగా హిందువులపైన కాల్పులు జరిపి, తన భార్యా బిడ్డల సమక్షంలో దారుణంగా చంపడం అనాగరిక చర్య అని కోలాఆనంద్ తీవ్రంగా ఖండించారు. ఉగ్ర మూకలను తయారు చేసి విధ్వంసాలు సృష్టిస్తూ, మారణహోమాలకు పాల్పడుతున్న పాకిస్తాన్ దేశాన్ని వెంటనే ఉగ్ర నేర చరిత్ర కల్గిన దేశంగా ప్రకటించాలని బీజేపీ నేత కోలా ఆనంద్ స్పష్టం ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, మాజీ జిల్లా అధ్యక్షులు చంద్రప్ప, కంద్రిగ ఉమ, జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర సభ్యులు ఎస్వీ రమణ, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, జీవి అమర్నాథ్, పట్టణ అధ్యక్షులు ఆర్. హరీష్ రెడ్డి, వేదం కృష్ణయ్య, తిరుమలశెట్టి నరేష్, బాగీర్తి వెంకటేష్, సొట్ట సుకుమార్, రామ్ ఉమా సింగ్, ప్రజ్ఞశ్రీ, బొక్కసం కిరణ్ మణి, బొక్కసం యుగంధర్, వెంకట సుబ్బయ్య, ఇమ్మిడీశెట్టి మోహన్, హుకీం సింగ్, శివ కుమార్, వెంకటరాయులు, కయ్యూరు తులసీ, వెంగళతూరు నాని, పసుపులేటి నాగశేషు, మామండూరు పోలి రెడ్డి, పవన్, సంఘ నేతలు బాల సుబ్రమణ్యం, శాండీ, మంగిరెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి, నాగరాజు రెడ్డి, జగదీష్, సురేష్, సుబ్రమణ్యం, దొరబాబు, శివా, ఏపీ సీడ్స్ నేతలు నాంబాకు ఈశ్వర్‌రెడ్డి, పి. గురయ్య, వెంకటేష్ రెడ్డి, హరి, తదితరులు పాల్గొన్నారు.

## ఏహెచ్ సూపరింటెండెంట్‌గా మణి

స్వర్ణసాగరం-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి ప్రాంతీయ వైద్యశాల సూపరింటెండెంట్‌గా కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ మణి గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో సూపరింటెండెంట్‌గా బాధ్యతలు నిర్వర్తించిన డాక్టర్ విజయలక్ష్మిని ఆర్ఎంవోగా ప్రభుత్వం నియమించింది. గతంలో ఆర్ఎంవో గా పనిచేసిన డాక్టర్ మధు పెథాలజిస్ట్ గా తన సేవలు కొనసాగించనున్నారు. సీనియారిటీ ప్రకారం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో భాగంగా స్థానిక ఏరియా ఆసుపత్రిలో ఈ ఆదేశాలు అమలు కానున్నాయి.

# బంగారం స్వచ్ఛతకు లెక్కలుంటాయి.. ఆ నంబర్ల వెనుకున్న అర్థం ఇదే..!

బంగారమంటే భారతీయులకు ఎంత ఇష్టమో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. పండగలు, శుభకార్యాలు, పుట్టినరోజులు.. ఇలా ప్రతిసారి దీనికి ఎంతో ప్రాధాన్యం ఉంటుంది. మహిళలు బంగారు ఆభరణాలను ధరించడానికి బాగా ఇష్టపడతారు. తాము పొదుపు చేసుకున్న డబ్బులతో వాటినే ఎక్కువగా కొనుగోలు చేస్తారు. అయితే బంగారాన్నికొనడానికి అక్షయ తృతీయ రోజు మంచి ముహూర్తమని భావిస్తారు. ఈ రోజున సమీపంలోని బంగారం దుకాణాల వద్దకు వెళ్లి తమ స్థోమతకు తగినట్లుగా కొనుగోలు జరుపుతారు. అయితే బంగారం కొన్నప్పుడు వాటి స్వచ్ఛత స్థాయిపై అవగాహన ఉండాలి. సాధారణంగా బంగారు ఆభరణాలను కొనుగోలు చేసినప్పుడు వాటి స్వచ్ఛతను 22, 24 కేరెట్ల రూపంలో చెబుతారు. బంగారు నాణేలు, కడ్డీలను కొనుగోలు చేసినప్పుడు వాటిపై 999, 995 అనే గుర్తులు ఉంటాయి. వాటికి గురించి చాలా మందికి పూర్తిస్థాయిలో అవగాహన ఉండదు. ఈ నంబర్లు బంగారం స్వచ్ఛతకు చిహ్నాలుగా చెప్పవచ్చు. 24 కేరెట్ల బంగారమంటే పూర్తిస్థాయి స్వచ్ఛమైనది అని అర్థం. దీనిలో ఎటువంటి లోహాలు కలవవు. 99.99 శాతం స్వచ్ఛత స్థాయి ఉంటుంది. కానీ ఇది ఆభరణాల తయారీకి పనికి రాదు. ఎందుకంటే బంగారంలో మరో లోహం కలిస్తేనే ఆభరణాలను తయారు చేయడానికి



వీలుంటుంది. బంగారం కడ్డీలు, నాణేలపై 999 (99.9 శాతం), 995 (99.5 శాతం) నంబర్లు ఉంటే అది 24 కేరెట్ల స్వచ్ఛమైన బంగారం అని అర్థం. ఆ నంబర్లు స్వల్ప తేడాతో ఒకే నాణ్యతను కలిగి ఉంటాయి. బంగారం స్వచ్ఛత పెరిగే కొద్దీ దాని ధర కూడా ఎక్కువవుతుంది. అక్షయ తృతీయ రోజు బంగారం కొనాలనుకునే వారికి నాణేలు, కడ్డీలు బాగుంటాయి. వాటితో పండగ రోజు మేలిమి బంగారం కొనుగోలు చేసిన అనుభూతి కలుగుతుంది. 24 కేరెట్ల (24 కె) బంగారం అత్యంత స్వచ్ఛమైనదని చెబుతున్నా.. ఆ నాణ్యతతో తయారు చేసిన ఆభరణాలు చాలా తక్కువగా ఉంటాయి. ఎక్కువగా 22 కె, 18 కెతో తయారు చేసిన వస్తువులే దుకాణాల్లో లభిస్తాయి. దీని వెనుక ఉన్న కారణం ఏమిటంటే బంగారంలో ఇతర లోహాలు కలిస్తేనే ఆభరణాలు గట్టిగా ఉంటాయి. చక్కని డిజైన్ తో రూపొందించడానికి వీలు కలుగుతుంది. కాబట్టి చాలా మంది వ్యాపారులు ఆ నాణ్యతతోనే ఆభరణాలను తయారు చేస్తారు. అక్షయ తృతీయ రోజు కొనుగోలు చేయడానికి 24 కేరెట్ల బంగారం దొరకలేదని నిరాశ చెందనవసరం లేదు. దుకాణాల్లో 24 కేరెట్ల పెండెంట్లు, నాణేలు, చిన్న పూజా వస్తువులు లభిస్తాయి. ఇప్పుడిప్పుడే మన దేశంలో 23 కేరెట్ల ఆభరణాలు కూడా అందుబాటులోకి వస్తున్నాయి. భారత ప్రభుత్వం 2021 నుంచి ఆరు స్వచ్ఛత స్థాయిలలో బంగారు వస్తువులకు హాల్ మార్కింగ్ ను తప్పనిసరి చేసింది.

# 13 ఏళ్లకే కంపెనీకి సీఈవో.. కేరళ బాలుడి విజయగాథ!

సాధారణంగా 13 ఏళ్ల వయసున్న పిల్లలు స్కూల్లో 8వ తరగతి చదువుతూ ఉంటారు. పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన తర్వాత తోటి పిల్లలతో ఆడుకుంటారు. లేకపోతే ట్యూషన్ కు వెళుతూ చదువులో బిజీగా ఉంటారు. తల్లి లేదా తండ్రి మొబైల్ తీసుకుని గేమ్స్ ఆడతారు. కానీ అదే వయసున్న ఆదిత్యన్ రాజేష్ ఒక మొబైల్ అప్లికేషన్ ను డెవలప్ చేసి తన సొంత ఐటీ కంపెనీని స్థాపించాడు. ఇతడి యూట్యూబ్ చానెల్ కు లక్షల మంది సబ్ స్క్రైబర్లు ఉన్నారు. ఆదిత్యన్ జీవితం అందరికీ ఆదర్శవంతంగా మారింది. పరిస్థితులను తనకు అనుకూలంగా మార్చుకుని జీవితంలో విజయం సాధించాడు. అతడు కేరళ రాష్ట్రంలోని తిరువల్లాలో జన్మించాడు. ప్రస్తుతం దుబాయ్ లో నివసిస్తున్నాడు. ఐదేళ్ల వయసులోనే అతడికి కంప్యూటర్ పై ఆసక్తి పెరిగింది. దానికి కారణం అతడికి తక్కువ మంది స్నేహితులు ఉండడమే. దీంతో అతడు టెక్నాలజీతో స్నేహం చేశాడు. దానిలో మెళకువలను నేర్చుకున్నాడు. సరదాగా మొదలైన ఆ ప్రయాణం అతడిని విజయ తీరాలకు చేర్చింది. ఆదిత్యన్ ముందుగా యూట్యూబ్ లో ఆటలు నేర్చుకున్నాడు. స్పెల్లింగ్ బీస్ లో పాల్గొన్నాడు. అనంతరం కోడింగ్ , డిజైనింగ్ పై ఆసక్తి పెరిగి, వాటిలో నైపుణ్యం సాధించాడు. దాదాపు ఆరేళ్ల వయసులోనే హెచ్ టీఎంఎల్, సీఎస్ఎస్ తదితర కోడింగ్ భాషలను నేర్చుకోవడం ప్రారంభించాడు. టెక్నాలజీపై ఉన్న ఇష్టమే అతడిని ప్రపంచంలో ప్రత్యేకమైన వ్యక్తిగా నిలబెట్టింది. కోడింగ్ నేర్చుకున్న తర్వాత తొమ్మిదేళ్ల వయసులో ఆదిత్యన్ తన మొదటి ఆండ్రాయిడ్ యాప్ ను తయారు చేశాడు. అది విజయవంతంగా పని చేయడంతో అతడిలో ఆత్మవిశ్వాసం పెరిగింది. అది ప్రయాణానికి ప్రోత్సాహం అందజేసింది. చిన్నపిల్లవాడి సాంకేతిక నైపుణ్యానికి అందరూ ఆశ్చర్యపోయారు.




ప్రస్తుతం ఐఫోన్ లో ఉపయోగించే సాఫ్ట్ వేర్ కోసం ఒక యాప్ ను డెవలప్ చేయాలని ఆదిత్యన్ ఆకాంక్షిస్తున్నాడు. యాప్ ను తయారు చేయడంతోనే ఆదిత్యన్ ఆగిపోలేదు. ఏ క్రేజ్ అనే పేరుతో యూట్యూబ్ చానెల్ ను కూడా నిర్వహిస్తున్నాడు. దీని ద్వారా టెక్నాలజీ, కోడింగ్ గేమింగ్, వెబ్ డిజైనింగ్ గురించిన సమాచారాన్ని తన యూజర్లకు తెలియజేస్తారు. ఇతడి యూట్యూబ్ కు అనేక మంది సబ్ స్క్రైబర్లు ఉన్నారు. ట్రినెట్ సొల్యూషన్స్ అనే సాఫ్ట్ వేర్ డెవలప్ మెంట్ కంపెనీని తన స్నేహితులతో కలిసి స్థాపించాడు. అది కూడా కేవలం 13 ఏళ్ల వయసులోనే కావడం విశేషం. ఈ కంపెనీ ఇప్పటి వరకూ 12 మంది క్లయింట్ల కోసం ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసింది. ప్రపంచ వ్యాప్తంగా తన కంపెనీ విస్తరించడమే ఆదిత్యన్ రాజేష్ లక్ష్యం.

# ఇండియన్ హెడ్ కోచ్‌కి డెత్ వార్నింగ్ పంపిన ఐసిస్ ఉగ్రవాదులు!

స్పోర్ట్స్

భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌కు 'ఐసిస్ కశ్మీర్' నుండి హత్య బెదిరింపులు రావడం ఇటు క్రికెట్ పరంగా అటు దేశ భద్రత పరంగా కలకలం రేపింది. ఇటీవల జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు జరిపిన దాడిలో 28 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయిన ఘటన నేపథ్యంలో, గంభీర్‌కు ఈ బెదిరింపులు వచ్చినట్టు సమాచారం. "నేను నిన్ను చంపేస్తాను" అనే వ్యాఖ్యలతో కూడిన ఈ-మెయిల్‌ను గంభీర్‌కు పంపారని ఇండియా టుడే నివేదించింది. మంగళవారం ఉగ్రదాడి జరిగిన తర్వాత బుధవారం ఉదయం గంభీర్ ఢిల్లీ పోలీసులను ఆశ్రయించి తన కుటుంబానికి పూర్తి భద్రత కల్పించాలని అధికారిక ఫిర్యాదు చేశారు. మాజీ బీజేపీ ఎంపీ అయిన గంభీర్ ప్రస్తుతం టీం ఇండియా ప్రధాన కోచ్‌గా విధులు నిర్వహిస్తున్నారు. పహల్గామ్ ఉగ్రదాడికి గంభీర్ తీవ్రంగా స్పందిస్తూ తన సోషల్ మీడియా ఖాతా x (ట్విట్టర్) ద్వారా "మృతుల కుటుంబాల కోసం ప్రార్థిస్తున్నాను అని దీనికి బాధ్యులు అయిన వారు మూల్యం చెల్లించుకుంటారు అని భారత్ ప్రతీకారం తీర్చుకుంటుంది అని వ్యాఖ్యానించారు. గంభీర్ ఇటీవలే తన కుటుంబంతో సెలవుల కోసం ఫ్రాన్స్ వెళ్లి, ఈ నెల ప్రారంభంలో దేశానికి తిరిగి వచ్చారు. ఐపీఎల్ 2025 జరుగుతున్న ఈ సమయంలో ప్రధాన కోచ్‌లకు విశ్రాంతి సమయం లభించే అవకాశం ఉండగా, గంభీర్ ఈ ఫేజ్‌ను వ్యక్తిగత విశ్రాంతికి ఉపయోగించుకున్నట్లు తెలుస్తోంది. గత సంవత్సరం జూలైలో టీం ఇండియా ప్రధాన కోచ్‌గా నియమితుడైన గంభీర్, మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్ స్థానాన్ని భర్తీ చేశారు. కోచ్‌గా తన ప్రయాణంలో కొన్ని కఠినమైన దశలను కూడా గంభీర్ ఎదుర్కొన్నారు. శ్రీలంకతో



వన్డే సిరీస్, న్యూజిలాండ్‌తో టెస్ట్ సిరీస్‌లలో భారత్ ఓటమిని చవిచూడగా, ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని కూడా గంభీర్ నాయకత్వంలో భారత్ కోల్పోయింది. డ్రెస్సింగ్ రూమ్ చర్చలు మీడియాకు లీక్ కావడం, భారత జట్టులో భిన్నాభిప్రాయాలు తెరపైకి రావడం వంటి సంఘటనలు గంభీర్‌పై విమర్శలు పెంచాయి. అయితే, ఛాంపియన్స్ ట్రోఫీ 2025 విజయం గంభీర్‌కు మళ్లీ విశ్వాసాన్ని తీసుకొచ్చింది. టీం ఇండియా ఫైనల్‌లో న్యూజిలాండ్‌ను ఓడించి అజేయంగా టైటిల్ గెలుచుకుంది. తొమ్మిదో నెల వ్యవధిలో ఇది భారత్‌కు రెండో ×జజ ట్రోఫీ కావడం విశేషం. ఈ విజయంతో పాటు గంభీర్ క్రికెట్‌లో తన తిరుగులేని కృషిని చూపించగలిగారు. అయితే ఇప్పుడు వచ్చిన హత్య బెదిరింపులు ఆయనకు, భారత క్రికెట్ బోర్డ్‌కి సవాల్‌లాంటివే. భారత క్రికెట్ ప్రధాన కోచ్‌గా ఉన్న వ్యక్తికి అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థ నుంచి బెదిరింపులు రావడం, దేశ భద్రత వ్యవస్థను అప్రమత్తం చేస్తోంది. పోలీసులు ఇప్పటికే ఈ కేసును పరిశీలించేందుకు చర్యలు ప్రారంభించగా, గంభీర్ కుటుంబానికి భద్రతను పెంచారు.

## బంగ్లాకు జింబాబ్వే ఝలక్

టెస్ట్ క్రికెట్‌లో పసికూన జింబాబ్వే జట్టు బంగ్లాదేశ్‌కు ఝలక్ ఇచ్చింది. తొలిటెస్ట్‌లో బంగ్లాదేశ్‌పై 3 వికెట్ల తేడాతో జింబాబ్వే జట్టు విజయం సాధించింది. ఓపెనర్ బ్రియాన్ బెన్నెట్ అర్ధసెంచరీకి తోడు జింబాబ్వే పేసర్ బ్లెస్సింగ్ ముజరబానీ 9 వికెట్లతో రాణించాడు. 147 పరుగుల లక్ష్యాన్ని జింబాబ్వే జట్టు ఏడు వికెట్లు కోల్పోయి ఛేదించింది. దీంతో రెండు టెస్టుల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ముజరబానీని 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికయ్యాడు. తొలి ఇన్నింగ్స్‌లో మొమినుల్ హక్(50), కెప్టెన్ నజ్ముల్ హుసేన్ శాంటో(40)ల పోరాటంతో బంగ్లాదేశ్ 191కే ఆలౌటయ్యింది. అనంతరం జింబాబ్వే ఓపెనర్ బ్రియాన్ బెన్నెట్(57), సియాన్



విలియమ్స్(59) అర్ధ సెంచరీలతో చెలరేగారు. దీంతో జింబాబ్వే తొలి ఇన్నింగ్స్‌లో 273 పరుగులు కొట్టి 82 పరుగుల ఆధిక్యం సాధించింది. ఇక రెండో ఇన్నింగ్స్‌లో బంగ్లా బ్యాటర్లు రాణించడంతో 255పరుగులకు ఆలౌటైంది. దీంతో జింబాబ్వే జట్టు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యత పోను 147పరుగులు చేయాల్సి వచ్చింది. ఛేదనలో జింబాబ్వే బ్యాటర్లు అద్భుతంగా ఆడారు. ఓపెనర్ బ్రియాన్ బెన్నెట్(54), బెన్ కరన్ (44)లు తొలి వికెట్‌కు 95 పరుగులు జోడించి పటిష్ట స్థితిలో నిలిపారు. వీళ్లిద్దరి జోరుతో విజయానికి చేరువైన జింబాబ్వేను మిరాజ్(5/50) వరుసగా వికెట్లు తీసి కష్టాల్లోకి నెట్టాడు. ఓవైపు వికెట్లు పడుతున్నావెస్లీ మధేవెరె(19 నాటౌట్), రిచర్డ్ గరవ(4 నాటౌట్)లు జట్టును విజయ తీరాలకు చేర్చారు. రెండో టెస్టు ఏప్రిల్ 28న చిట్టోగ్రామ్ వేదికగా జరగనుంది.

## పహల్గామ్ దాడిలో పాక్ హస్తం.. బయట పెట్టిన ఆ దేశ మాజీ క్రికెటర్

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి పై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని జరిగిన ఈ భయంకరమైన దాడిలో 28 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడికి తామే బాధ్యత వహిస్తున్నామని పాకిస్తాన్ మద్దతుగల ఎల్ఇటీ-టీఆర్ఎఫ్ ఉగ్రవాద సంస్థ ప్రకటించుకుంది. కాగా ఈ ఉగ్రవాద దాడి వెనుక పాక్ హస్తం ఉందని ఆ దేశ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా ఆరోపించాడు. ఈ మేరకు సోషల్



మీడియా వేదికగా ఆగ్రహం వ్యక్తం చేసిన కనేరియా.. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తోన్నందుకు పాకిస్తాన్ సిగ్గుపడాలన్నాడు. ఇందులో పాక్ పాత్ర లేకుంటే ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉన్నారని డానిష్ ప్రశ్నించాడు. కాగా పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత, భారతదేశం వైపు నుంచి చర్యలు ప్రారంభమయ్యాయి. దౌత్యపరంగా భారత ప్రభుత్వం పాకిస్తాన్ తో సంబంధాలను తెంచుకుంది. ఇందులో భాగంగానే పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇంతలో అమెరికా, రష్యా, చైనా తదితర దేశాలు, అగ్ర నాయకులు పహల్గామ్ దాడిని ఖండించారు. ఉగ్రవాద నిర్మూలనలో భారతదేశానికి సహకరిస్తామని ప్రకటించారు. అయితే, ఈ దురాగతాన్ని ఖండిస్తూ పాకిస్తాన్ ప్రభుత్వం నుంచి ఎటువంటి ప్రకటన వెలువడలేదు. ఇప్పుడు దీనినే తప్పుపట్టాడు పాకిస్తాన్ మాజీ స్పిన్నర్ డానిష్ కనేరియా. పహల్గామ్ దాడిపై సందేహాలు వ్యక్తం చేసిన డానిష్ కనేరియా.. 'ఈ దాడిలో పాకిస్తాన్ హస్తం నిజంగా లేకుంటే, మన ప్రధాన మంత్రి షాబాజ్ షరీఫ్ ఈ విషయం గురించి ఎందుకు స్పందించడం లేదు? అలాగే భారతదేశంలో దాడి జరిగినప్పుడు పాకిస్తాన్ సైన్యాన్ని అకస్మాత్తుగా హై అలర్ట్‌లో ఉండాలని ఎందుకు చెప్పారు? ఎందుకంటే మీకు నిజం తెలుసు. మీరు ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తున్నారు. వారిని పెంచి పోషిస్తున్నారు. ఇందుకు మీరు సిగ్గుపడాలి' అని డానిష్ కనేరియా సోషల్ మీడియా ద్వారా పాకిస్తాన్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.

# నేను పాకిస్థానీని కాదు..



## స్పందించిన ప్రభాస్ హీరోయిన్

జమ్మూ కశ్మీర్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన పహల్గాంలో ప్రకృతి అందాలను ఆస్వాదించడానికి వెళ్లిన పర్యటకులపై సోమవారం మధ్యాహ్నం ఉగ్రవాదులు దాడి జరిపిన విషయం తెలిసిందే. ఈ నరమేధంలో 28 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడితో కశ్మీర్‌లోయతోపాటు దేశంమొత్తం భగ్గుమంది. ఈ ఉగ్రదాడికి ప్రతీకారంగా కేంద్రం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇదిలావుంటే ఈ ఘటన అనంతరం పాకిస్థాన్‌కి చెందిన నటులపై మళ్లీ వ్యతిరేకత మొదలైంది. తాజాగా ప్రభాస్ నటిస్తున్న ఒక ప్రాజెక్ట్‌లో ఇమాన్ ఎస్మాయిల్ అనే హీరోయిన్ నటిస్తుండగా.. ఇమాన్ పాకిస్థాన్‌కి చెందిన నటి అని.. ఆమెను మూవీ నుంచి తొలగించాలని సోషల్ మీడియాలో విమర్శలు వస్తున్నాయి. తాజాగా ఈ ఘటనపై ఇమాన్ ఎస్మాయిల్ స్పందించింది. తాను పాకిస్థాన్‌కి చెందిన అమ్మాయిని కాదని.. తాను ఇండో అమెరికన్ అని రాసుకొచ్చింది. పహల్గాంలో జరిగిన విషాద సంఘటనకు సంబంధించి నా హృదయపూర్వక సంతాపం తెలియజేస్తున్నాను. ఈ ఘటనలో తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారందరికీ నా ప్రగాఢ సానుభూతి. అమాయక ప్రాణాల నష్టం ఎంతో బాధాకరం. ఈ ఘటన నా హృదయాన్ని కలచివేసింది. హింసాత్మక చర్యలను నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. కళ ద్వారా వెలుగు, ప్రేమను పంచడమే నా లక్ష్యంగా ఉన్నందున, మనమందరం ఒకేతాటిపైకి వచ్చే రోజు త్వరలోనే వస్తుందని ఆశిస్తున్నాను. రీసెంట్‌గా నేను పాకిస్థాన్‌కి చెందిన నటిని అంటూ వస్తున్న వార్తలు వైరలవుతున్నాయి. తాజాగా ఈ వార్తలపై నేను క్లారిటీ ఇవ్వాలి అనుకుంటున్నాను. నేను కానీ నా కుటుంబం కానీ పాకిస్తాన్ సైన్యంతో సంబంధం కలిగి లేరు. నేను హిందీ, తెలుగు, గుజరాతీ, ఇంగ్లీష్ మాట్లాడే గర్వించదగిన భారతీయ అమెరికన్‌ని. నా తల్లిదండ్రులు యుక్త వయసులో చట్టబద్ధంగా యునైటెడ్ స్టేట్స్‌కు వలస వచ్చిన తర్వాత నేను కాలిఫోర్నియాలోని లాస్ ఏంజిల్స్‌లో జన్మించాను. వారు అనంతరం అమెరికన్ పౌరులుగా మారారు. అమెరికాలో నా విశ్వవిద్యాలయ విద్యను పూర్తి చేసిన తర్వాత, నేను నటిగా, కొరియోగ్రాఫర్‌గా గుర్తింపు సాధించాను. ఈ గుర్తింపు అనంతరం నాకు ఇండియన్ సినిమాలలో ఛాన్స్ రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. సినీ పరిశ్రమ నా జీవితంలో గొప్ప ప్రభావాన్ని చూపింది. భారతీయ గుర్తింపు సంస్కృతి నా రక్తంలోనే ఉన్నందున, సోషల్ మీడియాను ఐక్యత కోసం ఉపయోగిస్తానని.. విభజన కోసం కాదని ఆశిస్తున్నాను. చరిత్రలో కళ అనేది సంస్కృతులు, వ్యక్తులు, మరియు అనుభవాల మధ్య అవగాహన, సానుభూతి, సంబంధాన్ని సృష్టించే మాధ్యమంగా ఉంది. నా పని ద్వారా ఈ వారసత్వం కొనసాగేలా.. నా భారతీయ వారసత్వ అనుభవాలను ఉత్తేజపరిచేలా నేను కఠినంగా శ్రమిస్తాను అంటూ ఇమాన్ చెప్పుకొచ్చింది.

# టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న ధనశ్రీ వర్మ

భారత క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్ మాజీ భార్య, ప్రముఖ కొరియోగ్రాఫర్ ధనశ్రీ వర్మ త్వరలో టాలీవుడ్‌లో అడుగుపెట్టబోతుంది. ధనశ్రీ వర్మ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఆకాశం దాటి వస్తావా. ఈ సినిమాకు శశికుమార్ దర్శకత్వం వహిస్తుండగా.. నిర్మాత శిరీష్ సమర్పణలో దిల్ రాజు ప్రొడక్షన్స్ పతాకంపై హర్షిత్ రెడ్డి, హన్షిత రెడ్డి నిర్మిస్తున్నారు. కొరియోగ్రాఫర్ యష్ ఈ చిత్రంలో కథానాయకుడిగా నటించబోతుండగా.. మలయాళ నటి కార్తీక మురళీధరన్ కీలక పాత్రలో నటిస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుండగా.. ఈ సినిమాతోనే టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతుంది ధనశ్రీ వర్మ. యుజ్వేంద్ర చాహల్‌తో విడాకుల అనంతరం కెరీర్‌పై ఫోకస్ పెట్టిన ఈ అమ్మడు ప్రస్తుతం వరుస సినిమాలకు సైన్ చేస్తుంది ఇందులో భాగంగానే ఆకాశం దాటి వస్తావా సినిమాకు ఒకే చెప్పినట్లు తెలుస్తుంది. ఇందులో ధనశ్రీ డ్యాన్సర్‌గా కనిపించబోతుంది.



# ఓటీటీలోకి 'హన్సిక' సినిమా

హన్సిక నటించిన గార్డియన్ సినిమా ఏడాది తర్వాత సడెన్‌గా ఓటీటీలోకి వచ్చేసింది. ఎలాంటి ప్రకటన లేకుండానే మేకర్స్ ఈ చిత్రాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. హారర్ నేపథ్యంలో రూపొందిన ఈ మూవీలో హన్సిక ఒక అందమైన యువతిగా, దెయ్యంగా ద్విపాత్రాభినయం చేసింది. ఫిలిం వర్క్స్ పతాకంపై విజయ్‌చందర్ నిర్మించిన ఈ చిత్రానికి దర్శక ద్వయం శబరి, గురుశరవణన్ దర్శకత్వం వహించారు. తమిళంలో తెరకెక్కిన ఈ చిత్రం తెలుగులో కూడా విడుదలైంది. అయితే, ఈమూవీ బిగ్ డిజాస్టర్‌గా నిలిచింది. ఈ మూవీలో సురేష్ చంద్రమీనన్, శ్రీమాన్ కీలక పాత్రలలో నటించారు. ఔట్‌డేటెడ్ హారర్ మూవీగా ప్రేక్షకులు ఈ చిత్రం గురించి చెప్పుకొచ్చారు. అయితే, గతేడాది మే నెలలో విడుదలైన ఈ చిత్రం సడెన్‌గా 'ఆహా' తెలుగులో స్ట్రీమింగ్ అవుతుంది. ఈ సినిమా తర్వాత హన్సికకు మరో ఛాన్స్ దక్కలేదు. తెలుగులో చివరగా 105 మినట్స్ అనే మూవీలో ఆమె నటించింది. ప్రస్తుతం నషా పేరుతో తెలుగులో ఓ వెబ్‌సిరీస్ చేస్తున్న ఈ బ్యూటీ పలు టీవీ షోలలో జడ్జీగా వ్యవహరిస్తుంది.

అసలు కథేంటంటే..

రోటీన్ హారర్ స్టోరీగా దర్శకుడు శబరి గురుశరవణన్ తెరకెక్కించారు. అపర్ణ (హన్సిక) ఇంటీరియర్ డిజైనర్‌గా పనిచేస్తుంది. ఓ ప్రమాదంలో గాయపడిన అపర్ణ జీవితం ఊహించని మలుపులు తిరుగుతుంది. ఆమెను ఓ ఆత్మ ఆవహిస్తుంది. అపర్ణ సహాయంతో సిటీలో పెద్ద మనుషులుగా చెలామణి అవుతోన్న వారిపై ఆత్మ ప్రతీకారం తీర్చుకుంటుంది? అసలు ఆ ఆత్మ ఎవరు? అపర్ణ శరీరంలోకి ఆ ఆత్మ ఎలా ప్రవేశించింది? ఆ ఆత్మ కారణంగా అపర్ణ జీవితంలో ఎలా చిక్కుల్లో పడింది అన్నదే అసలు కథ.



### బిగ్‌బాస్ వల్లే బయటి ప్రపంచం తెలిసొచ్చింది..

# జీవితంలో అదే ఆఖరి రోజు!



బిగ్‌బాస్ షోను తెలుగులో మొదలుపెట్టింది జూనియర్ ఎన్టీఆర్. తొలి సీజన్‌కు తారక్ వ్యాఖ్యాతగా వ్యవహరించి షోను సక్సెస్ చేశాడు. కానీ తర్వాత మాత్రం ఆ షో నుంచి తప్పుకున్నాడు. ఆ సమయంలో హీరో నాని ధైర్యం చేసి యాంకర్‌గా మారాడు. ఇది రియాలిటీ షో అన్న విషయం మర్చిపోయి గేమ్ షోనే కదా.. హోస్ట్ చేసేద్దాం అనుకున్నాడు. తన యాంకరింగ్ కూడా బాగానే ఉండేది. కానీ కంటెస్టెంట్ల అభిమానులు మాత్రం నానిపై విమర్శలు చేసేవారు. తన జడ్జిమెంట్‌లో ఏమాత్రం తేడా వచ్చినా ఆన్‌లైన్‌లో విపరీతంగా ట్రోల్ చేసేవారు. ఇదంతా చూసి నానికి దిమ్మతిరిగిపోయింది. ఏదో హోస్ట్‌గా వచ్చిన పాపానికి చెడుగుడు ఆడేసుకుంటున్నారని అప్‌సెట్ అయ్యాడు. తెలుగు బిగ్‌బాస్ రెండో సీజనే.. తన ఆఖరి సీజన్ అని ప్రకటించాడు. ఇంకెప్పుడూ ఈ రియాలిటీ షో జోలికి వెళ్లనన్నాడు. ప్రస్తుతం అతడు ప్రధాన పాత్రలో నటించిన హిట్ 3 మే 1న విడుదల కానుంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో బిగ్‌బాస్ షో గురించి స్పందించాడు. నాని మాట్లాడుతూ.. నా జీవితంలో బిగ్‌బాస్ చాప్టర్ ముగిసిపోయింది. మళ్లీ దాని జోలికి వెళ్లే ప్రసక్తే లేదు. రెండో సీజన్ చివరి ఎపిసోడ్ రోజే బిగ్‌బాస్ హోస్ట్‌గా నా జీవితంలో ఇదే ఆఖరి రోజు అని పోస్ట్ పెట్టాను. బిగ్‌బాస్.. బయటి ప్రపంచం ఎలా ఉంటుందనేది నాకు కళ్లకు కట్టినట్లు చూపించింది. నన్ను మరింత టఫ్‌గా మార్చింది. ఒక గేమ్ షో అనుకుని వెళ్లాను. ఆ గేమ్ వెనకాల ఇన్ని ఎమోషన్స్ ఉంటాయా? అనిపించింది. అయితే చాలామంది అభిప్రాయాలు షో అయిపోగానే మారిపోతాయ్.. అని చెప్పుకొచ్చాడు. మొత్తానికి బిగ్‌బాస్ వైపు కన్నెత్తి చూడటానికి కూడా ఇష్టపడటం లేదని నాని చెప్పకనే చెప్పాడు.